నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | శనివారం 2-1-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 130 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కోవిడ్‌తో కొత్త టెక్నాలజీకి ఆస్కారం

ఇన్నోవేటివ్ విధానంలో భారీగా ఇళ్ల నిర్మాణం
వర్చువల్ విధానంలో ఆరు నగరాల్లో ప్రధాని మోడీ శంకుస్థాపన

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): కోవిడ్ 19 సవాళ్లతో కొత్త టెక్నాలజీ, ఆవిష్కరణలకు దగ్గర కావాల్సి వచ్చిందని, ఈ నేపథ్యంలో నేటి నుంచి ఆరు లైట్ హౌజ్ ప్రాజెక్టులను చేపడుతున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఆధునిక టెక్నాలజీ, ఇన్నోవేటివ్ విధానంలో ఆ ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. చాలా తక్కువ సమయంలో.. ఎక్కువ సౌలభ్యం ఉండే ఇండ్లను నిర్మించనున్నట్లు మోదీ చెప్పారు. గ్లోబల్ హౌజింగ్ టెక్నాలజీ ఛాలెంజ్ ఇండియా కింద ఏర్పాటు చేస్తున్న లైట్ హౌజ్ ప్రాజెక్స్(ఎల్‌హెచ్‌పీ)కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఎల్‌హెచ్‌పీ ప్రాజెక్టు కింద ఇండోర్, రాజ్‌కోట్, చెన్నై, రాంచీ, అగర్తలా, లక్నో నగరాల్లో ఒక్కొక్క చోట వెయ్య ఇండ్లను నిర్మించనున్నారు. అన్ని మౌళిక సదుపాయాలతో ఇండ్ల నిర్మాణం జరగనున్నది. వర్చువల్‌లో జరిగిన శంకుస్థాన కార్యక్రమంలో యూపీ, మధ్యప్రదేశ్, గుజరాత్, త్రిపుర, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఉత్తమ సాంకేతిక నిపుణతో ప్రజాసంక్షేమం కోసం ఇండ్ల నిర్మాణం ఆ ప్రాజెక్టు కింద చేపట్టనున్నట్లు ప్రధాని మోదీ వెల్లడించారు. అభివృద్ధి సూచీని అగ్రస్థానంలో నిలిపేందుకు ఆధునాతన టెక్నాలజీతో నిర్మాణం చేపట్టడం గర్వకారణమని ప్రధాని అన్నారు. ఆరు లైట్ హౌజ్ ప్రాజెక్టులతో దేశ గృహ నిర్మాణ రంగంలో కొత్త దశ ప్రారంభం అవుతుందని మోదీ అన్నారు. ఓ దశలో కేంద్ర ప్రభుత్వాలు హౌజింగ్ స్కీమ్‌లను పట్టించుకోలేదన్నారు. సమగ్ర అభివృద్ధి లేకుండా మార్పు సాధ్యం కాదన్నారు. కొత్త పంథాను, కొత్త విధానాలను తమ ప్రభుత్వం

అవలంబి స్తోందన్నారు. జర్మనీకి చెందిన 3డీ నిర్మాణ టెక్నాలజీతో రాంచీలో ఇళ్లు నిర్మించనున్నట్లు మోదీ తెలిపారు. ఈ విధానంలో ప్రతి రూమ్‌ను సపరేట్‌గా నిర్మిస్తారన్నారు. అయితే మొత్తం నిర్మాణాన్ని లీగో బ్లాక్‌లతో కనెక్ట్ చేస్తారన్నారు.

అగర్తలాలో స్టీల్ ఫ్రేమ్ టెక్నాలజీతో ఇండ్లు నిర్మిస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఇది న్యూజిలాండ్ టెక్నాలజీ అన్నారు. భూకంఎ ాల నుంచి రక్షణ పొందేందుకు ఈ టెక్నాలజీ వాడుతున్నట్లు తెలిపారు. లక్నో నగరంలో నిర్మించే ఇండ్లకు కెనడా టెక్నాలజీ వాడనున్నారు. ప్లాస్టర్, పేయింట్ లేకుండానే.. ప్రీ బిల్ట్ వాల్స్‌ను నిర్మాణం కోసం వినియోగిస్తారు. లైట్ హౌజ్ ప్రాజెక్టు కింద చేపట్టే నిర్మాణాలు అన్నీ..మన ప్లాన ర్లు, ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, విద్యార్థులకు ఇంక్యుబేషన్ సెంటర్లుగా మారుతాయన్నారు. ఈ కొత్త టెక్నాలజీలను వారు ప్రయోగాత్మక ంగా వినియోగిస్తారన్నారు. గృహ నిర్మాణ రంగంలో పరిశోధన, ఇన్నోవేషన్‌ను ప్రమోట్ చేసేందుకు ఏఎస్‌హెచ్‌ఏ ఇండియా ప్రాజెక్టును చేపట్టినట్లు ప్రధాని మోదీ తెలిపారు. 21వ శతాబ్దానికి తగినట్లు ఈ ప్రాజెక్టు కింద అత్యాధునిక, విలువై టెక్నాలజీతో ఇండ్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఆవాస్ యోజన పథకం కింద లక్షల సంఖ్యలో ఇండ్లు నిర్మించారని, పేదవాడైన మధ్యతరగతి వారైనా.. ఇళ్లు కట్టడమే పెద్ద కల అని, కానీ ఆ కలను ప్రజలు కోల్పోతున్నారు. పేద, మధ్యతరగతి ప్రజల మనోభావాలకు తగినట్లు లైట్‌హౌజ్ ప్రాజెక్టు చేపట్టినట్లు ప్రధాని వెల్లడించారు. కరోనా వేళ గృహ రుణాలు తీసుకున్నవారికి రిబేట్ కల్పించినట్లు మోదీ చెప్పారు.

రాష్ట్రంలో సెకండ్‌వేవ్ లేదు

స్పష్టం చేసిన మంత్రి ఈటెల రాజేందర్

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): రాష్ట్రంలో కరోనా సెకండ్ వేవ్ లేదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఫస్ట్ వేవ్ కూడా తగ్గముఖం పట్టిందని చెప్పారు. సోషల్ మీడియాలో అనవసర ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రిటన్ నుంచి వచ్చినవారి నమూనాలను సీసీఎంబీకి పంపించామని, వారిలో ఒకరికి పాజిటివ్ వచ్చిందన్నారు. ఉష్ణోగ్రతలు పెరిగితే కరోనా మొదటి దశ అంతమయ్యే అవకాశం ఉందని చెప్పారు. వ్యాక్సిన్ వచ్చిన వెంటనే 10 వేల మంది సిబ్బందికి శిక్షణ ఇస్తామని వెల్లడించారు. రోజుకు 10 లక్షల మందికైనా వ్యాక్సిన్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అంతకుముందు ఎల్బీ స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ ప్రభుత్వ మెడికల్ కాలేజీ డాక్టర్స్ క్రికెట్ టోర్నమెంటును మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్ అథారిటీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఢిల్లీ సరిహద్దుల్లో కొనసాగిన రైతుల ఆందోళన

4న పరిష్కారం దక్కకుంటే ఉధృతం చేస్తామన్న నేతలు

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): కొత్త సంవత్సరం ప్రారంభం రోజైన శుక్రవారం సైతం రైతుల ఆందోళనలు కొనసాగాయి. నూతన వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా రైతులు చేపట్టిన ఆందోళన 37వ రోజుకు చేరింది. కేంద్ర ప్రభుత్వం, రైతు ప్రతినిధుల మధ్య బుధవారంనాడు చర్చలు జరిగాయి. పర్యావరణం, విద్యుత్ చట్టంపై ఇరుపక్షాలు ఏకాభిప్రాయానికి వచ్చినప్పటికీ, కనీస మద్దతు ధరకు లీగల్ హామీ, మూడు వ్యవసాయ చట్టాలను పూర్తిగా వెనక్కి తీసుకోవాలన్న రెండు ప్రధాన డిమాండ్లపై ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈనెల 4న తదుపరి విడత చర్చలు జరుగనున్నాయి. 'మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాల్సిందే' అని కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ సభ్యుడు సుఖ్వీందర్ సింగ్ డిమాండ్ చేశారు. జనవరి 4న జరిగే చర్చల్లో పరిష్కారం కుదరనట్టయితే ఆందోళనలను ఉధృతం చేస్తామని చెప్పారు. తమ వద్ద మరో ఆరు

నెలలకు సరిపడా తిండిగింజలు ఉన్నట్టు ఆందోళన సాగిస్తున్న మరో రైతు తెలిపాడు. పర్యావరణం, విద్యుత్ బిల్లుల అంశం పరిష్కారం కావడ ంతో తాము వెనక్కి తగ్గుతామని ప్రభుత్వం భావిస్తుండవచ్చని, ఆ ప్రసక్తే లేదని ఆయన చెప్పాడు.

కెటిఆర్, కవితలకు నేతల శుభాకాంక్షలు

విషెస్ చెప్పేందుకు క్యూ కట్టిన ప్రముఖులు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): తెలంగాణ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. టీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ కార్యకర్తలను కలిసేందుకు మంత్రి కేటీఆర్ తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా హోం మంత్రి మహమూద్ అలీ, మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, పెద్దపెల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి.. కేటీఆర్‌కు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు మాజీ ఎంపీ సీతారాం నాయక్, స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే రాజయ్య, అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, హైదరాబాద్ మేయర్ బొంతు రామ్మోహన్ మంత్రిని కలిశారు. పలువురు కార్పొరేటర్లు, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నేతలు, టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మంత్రి కేటీఆర్‌కు విషెస్ చెప్పారు. అలాగే ఎమ్మెల్సీ కవితకు పలువురు ప్రజాప్రతినిధులు, సంఘాల నేతలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో ఎంపీలు బీబీ పాటిల్, వెంకటేష్ నేతకాని, ఎమ్మెల్యే మానిక్ రావు తదితర నేతలు కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు సంఘాలకు చెందిన 2021 క్యాలెండర్‌లను ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు.

వైకాపా ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కన్నుమూత

కరోనాతో చికిత్స పొందుతూ మృత్యువాత
తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన వైకాపా నేతలు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): కరోనాతో వైకాపా ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి కన్నుమూశారు. హైదరాబాద్‌లోని అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందారు. గత నెల 13న కరోనాతో ఆస్పత్రిలో చేరిన ఆయన అప్పటి నుంచి వెంటిలేటర్ పై ఉన్నారు. పరిస్థితి విషమించడంతో ఉదయం తుదిశ్వాస విడిచారు. చల్లా రామకృష్ణారెడ్డి భౌతిక కాయాన్ని హైదరాబాద్ నుంచి స్వగ్రామానికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేసారు.

చల్లా రామకృష్ణారెడ్డి మృతిపై మంత్రి అనిల్ కుమార్ యాదవ్, కర్నూలు జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ వేసిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కర్నూలు జిల్లా రాజకీయాల్లో చల్లా రామకృష్ణారెడ్డికి విశిష్టమైన స్థానం ఉంది. ఆయన స్వగ్రామం అవుకు మండలం ఉప్పలపాడు. తండ్రి చల్లా చిన్నపురెడ్డి. కుమారులు చల్లా భగీరథరెడ్డి, చల్లా విఘ్నేశ్వరరెడ్డి, కుమార్తెలు బృంద, పృథ్వీ. ఈయన 1983లో పాణ్యం ఎమ్మెల్యేగా గెలిపొందారు. 1989లో డోన్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 1991లో నంద్యాల పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఓటమి చవిచూశారు.

1994లో కోవెలకుంట్ల అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేసి సిట్టింగ్ ఎమ్మెల్యే చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత 1999, 2004 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు కర్రా సుబ్బారెడ్డి, ఎర్రబోతులను ఓడించి.. రెండు పర్యాయాలు భారీ మెజార్టీతో గెలుపొందారు. 2009 అసెంబ్లీ ఎన్నికల సమయంలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా కోవెలకుంట్ల స్థానం కనుమరుగయ్యింది. ఈ నియోజకవర్గంలోని దొర్నిపాడు, ఉయ్యాలవాడ మండలాలు ఆళ్లగడ్డలోకి విలీనమయ్యాయి. కోవెలకుంట్ల, అవుకు, సంజామల, కొలిమిగుండ్ల, బనగానపల్లె మండలాలతో బనగానపల్లె నియోజకవర్గం ఏర్పడింది. ఈ క్రమంలో బనగానపల్లె నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసిన చల్లా అప్పటి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థి కాటసాని రామిరెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. 2014 ఎన్నికల్లో ప్రధాన పార్టీల నుంచి టికెట్ రాకపోవడంతో టీడీపీలో చేరి ఆ పార్టీ అభ్యర్థి బీసీ జనార్దనరెడ్డిని ఒంటి చేత్తో గెలిపించారు. ఆ తర్వాత టీడీపీ ప్రభుత్వంలో ఏపీ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా పనిచేశారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆ పదవికి, పార్టీకి రాజీనామా చేసి.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్ సీపీ బనగానపల్లె అభ్యర్థి కాటసాని రామిరెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించారు.

ప్రజా సమస్యలపై 6 నెలల నుంచి ఏడాది వరకు పాదయాత్ర

మేం గేట్లు తెరిస్తే టిఆర్ఎస్ ఖాళీ అవుతుంది
ఎమ్మెల్యేల అవినీతిపై ఆరా తీస్తున్నామని వెల్లడి
ఎన్‌డిఎలో చేరేందుకు కెసిఆర్ యత్నాలు
బండి సమక్షంలో బిజెపిలో చేరిన జర్నలిస్ట్ సంగప్ప

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): ప్రజా సమస్యలపై 6 నెలల నుంచి ఏడాది వరకు పాదయాత్ర చేస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రకటించారు. సీఎం కేసీఆర్‌తో కలసి పనిచేసే అవసరం తమకేముందన్నారు. 2023లో అధికారం తమదేనని బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్డీయేలో చేరదామని మంత్రులను కేసీఆర్ మభ్యపెడుతున్నారని, అయితే ఆయనను కేంద్ర పెద్దలు నమ్మటంలేదని తెలిపారు. కేంద్రం కేసీఆర్‌ని లెక్క చేయడం లేదని పేర్కొన్నారు. 'మేం గేట్లు ఎత్తితే టీఆర్ఎస్ ఖాళీ

అవుతుందపి పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అన్నారు. ఎవర్ని పడితే వాళ్లను పార్టీలోకి తీసుకోం. తప్పులు ఒప్పుకుని పాప పరిహారం చేసుకుంటే ఆలోచిస్తాం. అలాగే ఎమ్మెల్యేల అవినీతిపై ఆరా తీస్తున్నామని తెలిపారు. రామమందిరం కోసం 22 నుంచి ఫిబ్రవరి 10 వరకు.. ప్రతి హిందువు గడప తొక్కుతాం. కేసీఆర్ రాజకీయ లవ్ జిహాద్ చేస్తున్నాడు. వన్ సైడ్ లవ్‌ను ఎవరు నమ్ముతారని బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ఆరు నెలల నుంచి ఏడాది వరకు పాదయాత్ర చేస్తామని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేల అవినీతిపై పోరాటాలకు సిద్ధమవుతున్నామని అన్నారు. మమల్ని నమ్మించి మోసం చేయటానికి సీఎం కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని, కేసీఆర్ పై ప్రజలు తిరగబడుతున్నారు కాబట్టే మేము వ్యతిరేకిస్తున్నామని అన్నారు. పీఆర్సీ, వయోపరిమితిపై ముఖ్యమంత్రి లీకులకే పరిమితమవుతారని సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షన్, నిరుద్యోగుల తరుపున పోరాటం చేయాలని బీజేపీ నిర్ణయించిందని తెలిపారు. సీఎంతో చర్చించిన అంశాలను ఉద్యోగ సంఘాల నాయకులు బయటకు చెప్పాలని డిమాండ్ చేశారు. పీఆర్సీని ఎప్పుడు ప్రకటిస్తారో ప్రభుత్వం చెప్పాలన్నారు. స్వామిగౌడ్ లేని తెలంగాణ ఉద్యమాన్ని ఊహించలేమన్నారు. ఉపాధ్యాయులకు ప్రమోషన్లు ఇచ్చే ఆలోచన కేసీఆర్‌కు లేదని విమర్శించారు. ఉపాధ్యాయ సంఘాలను సీఎం కేసీఆర్ చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు. సమాజానికి దిక్సూచి లాంటి టీచర్లను కేసీఆర్ పట్టించుకోకపోవటం బాధాకరమని ఆయన అన్నారు. తనకు సెక్యూరిటీగా వ్యవహరిస్తోన్న పోలీసులపై కేసీఆర్‌కు కనికరం లేదని మండిపడ్డారు. తెలంగాణలో హోంగార్డ్, కానిస్టేబుళ్ళ పరిస్థితి ఘోరంగా ఉందన్నారు. తెలంగాణ యూనివర్సిటీలకు వెంటనే వీసీలను నియమించాలని డిమాండ్ చేశారు. కోవిడ్ సమయంలో కేసీఆర్ ఫాంహౌస్‌లో పడుకున్నాడని అన్నారు. ప్రతి నిరుద్యోగి అకౌంట్‌లో ప్రభుత్వం రూ.72వేల నిరుద్యోగ భృతిని చెల్లించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే బండి సంజయ్ సమక్షంలో సీనియర్ జర్నలిస్ట్ సంగప్ప బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్లమెంట్ మాజీ సభ్యులు వివేక్ వెంకటస్వామి నేతృత్వంలో తెలంగాణ కోసం ఒక పత్రికను ఏర్పాటు చేయడంలో ముఖ్య భూమిక పోషించారు. ఒక ప్యాషన్‌తో పనిచేస్తూ.. తెలంగాణ ఉద్యమాన్ని రాష్ట్రం నలుమూలలా వ్యాపించేలా చేయడంలో సంగప్ప కీలకపాత్ర పోషించారు. సంగప్ప వల్లే తాను మీడియారంగంలోకి వచ్చానని బీజేపీ నేత వివేక్ వెంకటస్వామి అన్నారు. తెలంగాణకు జరుగుతున్న ప్రతి అన్యాయం గురించి సంగప్పకు బాగా తెలుసని ఆయన అన్నారు. తెలంగాణ ఆకాంక్షను ప్రజలకు చేరవేయడంలో ఆయన విజయం సాధించారని వివేక్ అన్నారు. జర్నలిస్ట్‌గా పనిచేసి పార్టీలోకి వస్తున్న సంగప్పకు జర్నలిస్టుల బాధలు బాగా తెలుసని బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. 'జర్నలిస్టుల సమస్యలను కేసీఆర్ పట్టించుకోవడంలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు అనేక సమస్యలున్నాయన్నారు. సంగప్ప చేరిక బీజేపీకి మరింత బలాన్ని చేకూర్చుతుందని మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ అన్నారు. సంగప్ప సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకున్నారని ఆయన అన్నారు.

కిడ్నాప్ కేసులో డిసిసి అధ్యక్షుడు జంగా అరెస్ట్

రిమాండ్‌కు తరలించిన పోలీసులు

వరంగల్,జనవరి1(ఆర్ఎన్ఎ): ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల కేసులో అరెస్టు చేసిన జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగా రాఘవ రెడ్డిని రిమాండ్‌కు తరలించారు. వరంగల్ అర్బన్ జిల్లా హసన్‌పర్తి మండలం అన్నాసాగరానికి చెందిన సమ్మయ్య అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, బెదిరించారని భాదితుడు మడికొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేశారు. దీంతో జంగా రాఘవ రెడ్డి అండర్ గ్రౌండ్ కు వెళ్లిపోయారు. ఆయన కోసం పోలీసులు రెండు నెలలుగా గాలిస్తుండగా తప్పించుకుని తిరుగు తున్నారని పోలీసులు చెబుతున్నారు. నిన్న ఆయన తన స్వగ్రామంలోని టేకులగూడెంలోని నివాసంలో ఉన్నారనే సమాచారంతో పోలీసులు ఇంటికి చేరుకుని పోలీసుల వెంట వెళ్లేందుకు జంగా రాఘవరెడ్డి ససేమిరా అనడంతో పోలీసులు అదనపు బలగాలను రప్పించారు. బెయిల్‌కు సబంధించిన పత్రాలు చూపించాల్సిందిగా పోలీసులు ఎంతసేపు కోరినా ఆయన చూపించకుండా తనవద్ద ఉన్నాయని చెబుతూ కాలయాపన చేస్తుండడంతో చాలాసేపు ఎదురు చూసిన పోలీసులు చివరకు రాఘవరెడ్డిని అదుపులోకి తీసుకుని మొదట మడికొండకు తరలించారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ కార్పొరేటర్లు మౌనికరెడ్డి, రమాదేవి, రవీందర్, తొట్ల రాజు, సీనియర్ నేత వరద రాజేశ్వర్‌రావులు రాఘవరెడ్డి ని అరెస్టును అడ్డుకునే ప్రయత్నం చేశారు.

ఇప్పుడే సూర్యోదయం అయ్యింది

ట్విట్టర్‌లో ప్రధాని మోడీ కవితాత్మక సందేశం

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రధాని మోడీ తన ట్విట్టర్‌లో కవితాత్మక సందేశం ఇచ్చారు. ఇప్పుడే సూర్యుడు ఉదయించాడని పేర్కొన్నారు.

ఆస్మాన్ మే సర్ ఉటాకర్.. ఘనే బాదలోంకో చీర్ కర్.. రోషినీ కా సంకల్ప్ లే.. అబీ తో సూరజ్ ఉగా హై.. ఇదీ ప్రధాని మోదీ రాసిన కవిత. 2021 కొత్త సంవత్సరం సందర్భంగా ఆయన ఈ కవితను రాసినట్లు తెలుస్తోంది. మై గవర్నమెంట్ ఇండియా ట్విట్టర్ ఖాతాలో ఈ కవితతో రూపొందించిన వీడియోను పోస్టు చేశారు. వినీల ఆకాశంలో తల ఎత్తుకుని ఉండాలని.. దట్టమైన మేఘాలను చీల్చుకుని.. వెలుగు లాంటి సంకల్పంతో ముందకు సాగాలని.. ఇప్పుడే సూర్యుడు ఉదయించాడన్న అంశాన్ని ప్రధాని మోదీ తన కవితలో తెలిపారు. మోదీయే స్వయంగా ఆ కవితను చదివారు. తాను ఇటీవల గురుద్వారా విజిట్ చేసిన ఫోటోలను కూడా ఆ వీడియోలో పోస్టు చేశారు. కరోనా మహమ్మారి వేళ ప్రధాని మోదీ చేపట్టిన పర్యటనలతో పాటు సైనికులు, మెడికల్ సిబ్బంది, రైతులతో ఆ వీడియోను రూపొందించారు. ఈ కొత్త సంవత్సరాన్ని ఈ ప్రేరణాత్మక కవితతో ప్రారంభిద్దామని ఆ ట్వీట్‌లో తెలిపారు. కొత్త ఏడాది సందర్భంగా ప్రధాని మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం, సంతోషం, సమృద్ధి కలగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

కరోనా కోసం 70లక్షల మంది పేర్ల నమోదు

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వ్యాక్సిన్ కోసం ఇప్పటికే దేశవ్యాప్తంగా 70.33 లక్షల మంది ఆరోగ్య కార్యకర్తలు రిజిస్టర్ చేసుకున్నారు. దీనికోసమే ప్రత్యేకంగా రూపొందించిన యాప్ కో-విన్‌లో తమ వివరాలను నమోదు చేశారు. వ్యాక్సినేషన్ తొలి దశలో భాగంగా వీళ్లందరికీ వ్యాక్సిన్ ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. దేశంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో మొత్తం కోటి మంది ఆరోగ్య కార్యకర్తలు ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారు. ఇక వ్యాక్సినేషన్ పక్రియ కోసం ప్రభుత్వం 2.3 లక్షల మంది వ్యాక్సినేటర్లను గుర్తించింది. అంతేకాకుండా 51 వేల ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సినేషన్ పక్రియ జరగనుంది. శనివారం దేశవ్యాప్తంగా వ్యాక్సిన్ డ్రైరన్ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో వ్యాక్సినేషన్ పక్రియలో ఉన్న సవాళ్లను గుర్తించడంతోపాటు అనీ-చిఎజె యాప్ అమలు ఎలా ఉందో పరిశీలించనున్నారు.

50 ఏళ్ల క్రితం క్యాలెండర్ రిపీట్

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): క్యాలెండర్లు పునరావృతం కావడం జరుగుతుంటుంది. కొన్ఇన సార్లు కొన్ని నెలలు గతంలో ఉన్నట్లుగా వస్తాయి. ఇందులో భాగంగా 1971లో వచ్చిన క్యాలెండరే ఇప్పుడు రిపీట్ అయ్యింది. నెల, ప్రతిరోజు 50 ఏండ్ల క్రితం నాటి క్యాలెండర్‌లో ఎలా ఉన్నాయో ఇప్పుడూ అవే ఉన్నాయి. సోషల్ మీడియాలో 1971 క్యాలెండర్‌పై చర్చనడుస్తోంది. ఇలా గత 120 ఏండ్లలో 12 క్యాలెండర్‌లు 2021తో సరిపోలుతున్నాయి. 50 సంవత్సరాల క్రితం క్యాలెండర్‌లో అంటే 1971, జనవరి 1 శుక్రవారమే అయ్యింది. ఇప్పుడు 2021 కూడా శుక్రవారంతోనే ప్రారంభమయ్యింది. రెండేండ్ల చివరి రోజు అంటే కూడా శుక్రవారం కావడం విశేషం. ఇలా ఏడాది మొదటి, చివరి రోజు మాత్రమే కాదు, అన్ని నెలలో ప్రతిరోజు తేదీలు, సమయాలు సరిగ్గా ఒకే విధంగా ఉన్నాయి. 2021 క్యాలెండర్‌తో కేవలం 1971 క్యాలెండరే కాకుండా.. మరో 11 సంవత్సరాల క్యాలెండర్లతో సారుప్యతలు ఉన్నాయి. అవి 1909, 1915, 1926, 1937, 1943, 1954, 1965, 1982, 1993, 1999, 2010. ఇదే క్యాలెండర్ మళ్లీ ఆరేండ్ల తర్వాత అంటే 2027లో కనిపిస్తుంది. అదేవిధంగా 2038లో, 2049, 2055, 2066, 2077, 2083, 2094, 2100లో ఇదే తరహా క్యాలెండర్ రానుంది.

తిరిగి తెరుచుకోనున్న రాష్ట్రపతి భవన్ మ్యూజియం

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): కరోనా మహమ్మారి కారణంగా మూతపడ్డ రాష్ట్రపతిభవన్ మ్యూజియం కాంప్లెక్స్ తిరిగి తెరుచుకోనున్నది. దేశంలో వైరస్ విస్తరణ మొదలు కాగానే 2020, మార్చి 13న రాష్ట్రపతిభవన్ మ్యూజియం కాంప్లెక్స్‌లో ప్రజల సందర్శనలను నిలిపివేశారు. అప్పటి నుంచి దాదాపు 9 నెలలకుపైగా మ్యూజియం కాంప్లెక్స్‌లోకి ప్రజలను అనుమతించలేదు. అయితే ప్రస్తుతం కరోనా ప్రభావం తగ్గుముఖం పడుతుండటంతో.. ప్రజల సందర్శనకు అనుమతించాలని రాష్ట్రపతిభవన్ అధికారులు నిర్ణయించారు. ఆ మేరకు 2021, జనవరి 5 నుంచి రాష్ట్రపతిభవన్ మ్యూజియం కాంప్లెక్స్‌ను ప్రజల సందర్శనార్థం పునఃప్రారంభించనున్నట్లు ప్రకటించారు. సోమవారాలు, ప్రభుత్వ సెలవు దినాలు మినహా మిగతా అన్ని రోజుల్లో మ్యూజియం కాంప్లెక్స్ తెరిచే ఉంటుందని తెలిపారు.

జయశంకర్ స్ఫూర్తి గీతం వీడియో ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఉద్యమకారుడు, కవి, గాయకుడు, సీఎం కేసీఆర్ ఓఎస్‌డీ దేశపతి శ్రీనివాస్ రచించి, గానం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తి గీతం వీడియోను మంత్రి కేటీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మూడు ఉద్యమాలతో (ముల్కీ, అరవై తొమ్మిది, మలిదశ) ముడిపడిన జయశంకర్ గారి జీవితాన్ని వ్యక్తిత్వాన్ని ఈ పాట ప్రతిబింబించిందన్నారు. మంచి సాహిత్య విలువలున్న పాటను ప్రొఫెసర్ జయశంకర్ గారి స్మృతిలో రాసి పాడిన దేశపతి శ్రీనివాస్‌కు కేటీఆర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఎస్ సోమేష్ కుమార్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ తోపాటు ప్రొఫెసర్ జయశంకర్ కుటుంబసభ్యులు, ఉద్యో

నీతి ఆయోగ్ లక్ష్యాలపై చర్చించాలి !

నేటినిజం
శనివారం 2-1-2021

నీతి ఆయోగ్ లక్ష్యాలు వెనక్కి పోయాయి. గ్రామాల అభివృద్ధితో పాటు, రాష్ట్రాలకు నిధులు విడుదల చేయడం ద్వారా సమాన వాటా కల్పిస్తామని నీతి ఆయోగ్ ఏర్పడ్డ తొలినాళ్లలో ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. అలాగే రాష్ట్రాల భాగస్వామ్యం కూడా కనిపించడం లేదు. కేంద్రం, రాష్ట్రాలు కలసి ముందుకు సాగాలన్న ఆకాంక్షలను వెల్లడించిన ప్రధాని ఆ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. దీంతో రాష్ట్రాలకునిధుల విడుదలలోనూ, సమిష్టి నిర్ణయాల్లో భాగస్వాములను చేయడంలోనూ కేంద్రం విఫలమయ్యింది. నీతి ఆయోగ్ ఏర్పాటుచేసిన సందర్భంలో చెప్పిన మాటలు విస్మరించి ఇప్పుడు ముందుకు సాగుతున్న తీరు అసలు లక్ష్యాలను తుంగలో తొక్కింది. ప్రణాళిక సంఘం స్థానంలో దీనిని ఏర్పాటు చెయ్యడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంతో, ప్రధాన సంస్థలతో, కొంతమంది నిపుణులతో మేధావులతొ విస్తృతంగా చర్చించి దీనిని ఏర్పటు చెయ్యడం జరిగింది. రాష్ట్రాల ముఖ్యమంత్రులు, గవర్నర్లు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు దీని పాలకమండలిలో సభ్యులుగా ఉంటారు. దీనిలో ఐదుగురు పూర్తికాల సభ్యులు, ఇద్దరు పాక్షిక కాల సభ్యులు ఉంటారు. వీరిలో ఇద్దరినీ విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థల నుంచి ఎంపిక చేసుకుంటారు. పదవిలో కొనసాగుతున్న కేంద్రమంత్రుల నుంచి నలుగురు దీనిలో సభ్యులుగా ఉంటారు. శక్తివంతమైన రాష్ట్రాలతోనే శక్తివంతమైన దేశం అనే విశ్వాసానికి అనుగుణంగా కీలకమైన విధాన నిర్ణయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అవసరమైన వ్యూహాత్మక, సాంకేతిక సలహాలను ఇచ్చేలా నీతి ఆయోగ్ అందిస్తుందని లక్ష్యంగా పెట్టుకున్నారు. కానీ అవేవీ ఇప్పుడు అమలు కావడం లేదు.

వీటన్నిటిని చర్చించి ముందుకు సాగాల్సి ఉంది. ఆయా రాష్ట్రాల్లో ఏ ప్రభుత్వాలు ఉన్నాయన్నది ముఖ్యం కాదు. నీతి ఆయోగ్ లక్ష్యాల మేరకు పనిచేస్తుందా లేదా న్న చర్చ చేసి, లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు సాగాలి. నీతి ఆయోగ్ ఏర్పాటు చేసినప్పుడు బిజెపి పాలకులు కొత్త ఒరవడిని సృష్టిస్తారని అంతా అనుకున్నారు. కానీ గతంలో ఉన్న ప్రణాళికా సంఘం కన్నా అధ్వాన్నంగా, కాంగ్రెస్ మూసలోనే నడుస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలపై గొప్పలు చెప్పిన ప్రధాని ఇప్పుడు అందుకు బిన్నంగా ఉన్నారు. కేంద్రం నిధులు విదిల్చడమనేది ఫెడరల్ విధానంలో భాగంగా చూడడం లేదు. భారతదేశంలో గ్రామ స్వరాజ్యం రావాలని గాంధీజీ కలలు కన్నప్పటికి ఆయన సారథ్యం వహించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని అర్ధ దశాబ్దం పాలించినా అది సాకారం కాలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారానే గ్రామస్వరాజ్యం సిద్ధించగలదు. గ్రామాలు బాగుపడితేనే దేశం ఆర్థికంగా పటిష్టం అవుతుంది. అందుకు పాలకులు నడుం బిగించాలి. ఆ దిశగా కార్యక్రమాలు చేయాలి. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్లనే ఇలా చేస్తున్నారని తెలుస్తోంది. అయితే శివసేన మాత్రమే గట్టిగా నిలదీస్తోంది. ఒక జాతిగా మనం సాధించింది ఎంతో ఉంది. అయితే రాజకీయమంటే అంకిత భావంతో దేశ అభివృద్ధిలో బాగస్వామ్యం కావడం. ప్రజలను దేశం కోసం ప్రభావితం చేయడం కావాలి. అభివృద్ధి అన్నదే నినాదంగా రాజకీయాలు నడవాలి. నీతి ఆయోగ్ సందర్భంగా ఇవే లక్ష్యాలను ప్రధాని వల్లె వేశారు. అన్ని ప్రాంతాలను సమంగా చూస్తూ అభిశృద్ధ

ఇచేసుకుంటూ పోతేనే దేశంలో అసమానతలు తొలగిపోతాయి. అలాగే యువతను భాగస్వామ్యం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేయాలి. మెచ్చుకోలు ప్రసంగాలతో కాకుండా పక్కా ప్రణాళిక, అందుకు తగ్గట్లుగా కార్యాచరణ లక్ష్యంగా పాలన సాగాలి. 70 ఏళ్లు దాటినా ఇంకా ఆకలి, అవిద్య, అనారోగ్యాలు, పర్యావరణ సమస్యలు దేశాన్ని పట్టి పీడిస్తున్నాయి. నేటికీ ప్రజలు ఉపాధి కోసం గ్రామాలను వదిలి పట్టణాలకు వలసలు పోతున్నారు. దీనికి కారణం ఏంటన్నది ఆలోచన చేయాలి. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని సాకారం చేసుకోవాలంటే కఠిన శ్రమ తప్పదు. తమ కలలు, ఆకాంక్షలు, ఆదర్శాలను సాకారం చేసుకోవాలన్న లక్ష్యం యువతలో కలిగించాలి. అలాగే ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించినా ఇప్పటికీ పౌష్టికాహారలేమి కారణంగా వ్యాధుల బారిన పడుతున్నాం. సరైన పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి ఒక్కరికీ అందేలా చేయగలగాలి. ఇదే మనముందున్న సవాల్. మన పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యానికి, దేశ భవిష్యత్తుకు ఇది చాలి ముఖ్యం. మానవ చేయాల్సిందీ చాలా ఉంది. ఇటీవలి కాలంలో దేశంలో జరుగుతున్న ఆందోళనలు, వివిధ సమస్యలను దృష్టిలో పెట్టుకుని మన విధానాలు మారాలి. మనలను మనం పాలించుకుంటున్న ఈ కాలంలో దేశ హితం కోరి పాలకులు అడుగువేయాలి. వనరులపై మనం పెట్టుబడి పెట్టాల్సిందన్న రాష్ట్రపతి సూచనలు పాలకులకు కనువిప్పు కావాలి. తమలాంటి నేపథ్యం నుంచి వచ్చినవారిని ఆదుకునేందుకు ప్రజలంతా కృషి చేయాలి. వసుధైక కుటుంబమనే భావనతో మెరుగైన ప్రపంచం కోసం పాటుపడాలని కోరారు. సాధ్యమైనంత తక్కువ వ్యవధిలో పేదరికాన్ని నిర్మూలించడం మన పవిత్ర కర్తవ్యమని నీతిఆయోగ్ కూడా గుర్తించాలి. నేతలు, రాజ్యాంగ నిర్మాతలు కలలుగన్న దేశాన్ని సాధించడానికి మనం పాటుపడాలి. వ్యవస్థలన్నీ క్రమశిక్షణతో వ్యవహరిస్తూ నైతిక రుజువర్తనతో మెలగాల్సి ఉంది. నిజాయతీతో, క్రమశిక్షణతో తమ పరిధులు గుర్తెరిగి పనిచేయాలి. డిజిటల్ ఆర్థిక రంగం, రోబోటిక్స్, యాంత్రికీకరణ యుగానికి తగ్గట్టుగా విద్యా వ్యవస్థను మార్చాల్సిన ఆవశ్యకత ఉంది. ఇవన్నీ సాకారం కావాలంటే క్షేత్రస్థాయి సంస్కరణలు అవసరం. గ్రామాల నుంచే సంస్కరణలు రావాలి. గ్రామీణ ప్రాంతాలు ఇప్పటికీ సరైన రహదారి సదుపాయానికి నోచుకోని పరిస్థితుల్లో ఉన్నాయి. నీతి ఆయోగ్ ఈ లక్ష్యాల మేరకు ప్రణాళికలను రూపొందించాలి. గ్రామస్థాయి ప్రణాళికలో భాగంగా ఉపాది కల్పించే పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉపాధిహామీ పథకాన్ని మరింత విస్తృతం చేయడం ద్వారా గ్రామాలను ఆర్థిక కేంద్రాలుగా తయారు చేయవచ్చు. జాతీయ లక్ష్యాల సాధన కోసం రాష్ట్రాలకు చురుకైన పాత్రను, భాగస్వామ్యాన్ని కల్పించాలన్న లక్ష్యం మేరకు నీతి ఆయోగ్ పనిచేయాలి. గ్రామస్థాయి నుంచి విశ్వసనీయ ప్రణాళికలను రూపొందింపజేసే యంత్రాంగాన్ని తీర్చిదిద్ది, వాటి అమలు తీరును పర్యవేక్షించే లక్ష్యాన్ని ముందుకు తీసుకుని పోవాలి. ఆర్థిక వ్యూహాలు, విధానాల్లో జాతీయ భద్రత ప్రయోజనాలను ఇది చూస్తుంది. ఆర్థిక పురోగతి నుంచి తగినంత లబ్ది పొందలేకపోతున్న సామాజిక వర్గాలపై ప్రత్యేక దృష్టి పెడుతుంది. పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, అందరికీ అవకాశాలు కల్పించడం, భాగస్వామ్య పాలన, సాంకేతిక వినియోగాన్ని పెంచడం వంటి దీని ప్రధాన లక్ష్యాలు నిరంతరం మననం కావాలి.

యాదాద్రికి పోటెత్తిన భక్తులు

యాదాద్రి,జనవరి1(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి స్వామివారి దర్శనానికి అనుమతిచ్చారు. స్వాతి నక్షత్రం కావడంతో స్వామి వారికి అర్చకులు సహస్ర కళషాభిషేకం నిర్వహించారు. హైదరాబాద్‌తో పాటు యాదాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామిని దర్శించుకోటానికి భక్తులు పోటెత్తడంతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ రంగాలకు చెందిన వారంతా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నగరవ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో కూడా భక్తుల రద్దీ పెరిగింది. చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు.

ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తులు

విజయవాడ,జనవరి1(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సరంతో పాటు భవానీదీక్షాపరుల రాకతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై రద్దీ పెరిగింది. కొత్త ఏడాది ఆరంభమైన రోజు కావడంతో జనవరి 1న సాధారణ భక్తులు దుర్గమ్మ ఆలయానికి పోటెత్తుతుంటారు. ఏటా కనీసం లక్ష మందికి పైగా సాధారణ భక్తులు తరలివస్తుంటారు. ఈసారి భవానీదీక్షలు కూడా కొనసాగుతుండడంతో రెండు రాష్ట్రాల నుంచి భవానీలు పెద్దఎత్తున వచ్చారు. అయితే కరోనా కారణంగా ఏటాతో పోలిస్తే భక్తుల రాక తగ్గింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. గతంలో కంటే ప్రస్తుతం క్యూలైన్లను పటిష్టంగా నిర్మించారు. భక్తులు ఎవరూ క్యూలైన్లను దాటి బయటకు రాకుండా ఉండేలా ఏర్పాట్లు చేసారు. సాధారణ భక్తులు సైతం భవానీలతో పాటూ క్యూలైన్లలోనే కొండపైకి చేరుకోవాల్సి ఉంటుంది. అంతరాలయం దర్శనం సైతం పూర్తిగా నిలిపేసి.. ఆరు లైన్లలో దర్శనానికి వదులుతున్నందున త్వరితగతిన దర్శనం సాగడానికి ఆస్కారం ఏర్పడింది. విజయవాడ నగరంలోని సాధారణ భక్తులు సైతం జనవరి 1 సాయంత్రం భారీగా వచ్చి దర్శనం చేసుకుంటారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

కాణిపాకంలో ఆర్జిత సేవలు రద్దు

తిరుమల,జనవరి1(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సరం సందర్భంగా పలువురు ప్రముఖులు తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తదితరులు శ్రీవారి దర్శనం చేసుకున్నారు. దర్శనానంతరం ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. తిరుమల శ్రీవారి కొండపై భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. నూతన సంవత్సరం సందర్భంగా ఈరోజు అన్ని ఆర్జిత సేవలను, ప్రత్యేక ప్రవేశ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. అలాగే నూతన సంవత్సర వేడుకలకు తిరుమల దివ్యక్షేత్రం ముస్తాబైంది. కొత్త ఏడాదిని స్వాగతిస్తూ శ్రీవారి ఆశీస్సులు అందుకోవడానికి భక్తకోటి తిరుమల చేరుకున్నారు. యాత్రికులకు మెరుగైన సేవలందించి.. స్వామివారి దర్శనం కనువిందుగా కల్పించడానికి తితిదే పలు చర్యలు చేపట్టింది. ఆలయ ప్రాకారం, గోపురాలు, ధ్వజస్తంభం, అంతరాలయాలను రంగురంగుల పూలు, విద్యుద్దీపాలతో అలంకరించింది. మరోవైపు తిరుమల శ్రీవారి కొండపై చలి తీవ్రతఅధికంగా ఉంది. న్యూ ఇయర్ సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాణిపాకంలో అన్ని రకాల ఆర్జిత సేవలను రద్దు చేశారు. గతంలో కన్నా ఈ ఏడాది భక్తుల రద్దీ గణనీయంగా తగ్గిపోయిందని ఆలయ అధికారులు వెల్లడించారు. వీఐపీలు, రాజకీయ ప్రముఖులు పలువురు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

బ్రిటన్ నుంచి వచ్చిన వారు తప్పుడు చిరునామాలు

హైకోర్టుకు తెలిపిన వైద్యారోగ్య శాఖ

సహకరించని వారిపై క్రిమినల్ చర్యలకు ఆదేశం

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): కరోనా సంబంధిత వ్యాజ్యాలపై హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, సంబంధిత లాయర్లు హైకోర్టుకు విన్నవిస్తూ.. యూకే నుంచి వచ్చిన 21 మందికి కరోనా నిర్ధారణ అయినట్లు తెలిపారు. కొత్త స్ట్రెయిన్ నిర్ధారణ కోసం నమూనాలను సీసీఎంబీకి పంపినట్లు వెల్లడించారు. అయితే యూకే నుంచి వచ్చిన వారు తప్పుడు చిరునామాలు ఇస్తుండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై హైకోర్టు స్పందిస్తూ..సహకరించని వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునే అంశం పరిశీలించాలని పేర్కొంది. కరోనా ప్రబలకుండా నూతన సంవత్సర వేడుకలపై ఆంక్షలు విధించాలని హైకోర్టు సూచించింది. ప్రజలు గుమిగూడకుండా నిషేధం విధించడాన్ని పరిశీలించాలని ఆదేశించింది. పలు రాష్ట్రాలు రాత్రి కర్ఫ్యూ విధించాయని ప్రస్తావించిన న్యాయస్థానం 144 సెక్షన్ అమలును పరిశీలించాలంది. కరోనా కొత్త స్ట్రెయిన్ పట్ల ప్రభుత్వం మరింత అప్రమత్తంగా ఉండాలంది. కరోనాపై యుద్ధం ముగియలేదని కరోనా రెండో దశను ఎదుర్కొనేలా వైద్య సౌకర్యాలు పెంచాలని తెలిపింది. వివాహ వేడుకల్లో 50 మందికి మించకుండా చర్యలు తీసుకోవాలంది. అదేవిధంగా రేషన్ దుకాణాల్లో బయోమెట్రిక్ బదులు ప్రత్యామ్నాయం చూడాలని పేర్కొన్న న్యాయస్థానం కరోనా కేసులపై విచారణ జనవరి 21కి వాయిదా వేసింది.

ప్రజలకు సిఎం జగన్ శుభాకాంక్షలు

అమరావతి,జనవరి1(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో అందరూ శాంతి- సౌఖ్యాలు, సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజల కలలు, ఆశయాలు నెరవేరేలా వారికి శక్తిని అందించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ మేరకు సీఎం జగన్ ట్వీట్ చేశారు. రాష్ట్రంలోని పేదలందరికీ ఇళ్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఏపీలో 30.75 లక్షల మందికి ఇళ్లపట్టాలు అందజేస్తున్నామని తెలిపారు. 68,677 ఎకరాల భూమిని సేకరించి పంపిణీ చేస్తున్నాం. 16,098 ఈడబ్ల్యూఎస్ కాలనీలు అభివృద్ధి చేస్తున్నాం. 2022లోపే ఇళ్లు పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం అని ప్రకటించారు. మహిళా లబ్దిదారుల పేరిట ఇళ్లు రిజిస్ట్రేషన్ చేస్తున్నాం. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఈ నిర్ణయం అమలుచేస్తున్నాం. కాలనీల్లో నీరు, విద్యుత్ సహా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. పీఎంఏవై అర్బన్ కింద ఏపీకి 20.21 లక్షల ఇళ్లు కేటాయించారని వెల్లడించారు.

రెండున్నరేళ్లుగా ఎదురుచూస్తున్నా ఎందుకు పట్టించుకోలే?

ఉద్యోగుల్లో వ్యతిరేకతతోనే కెసిఆర్ దిగి వచ్చారా

సర్వత్రా ఇప్పుడు ఇదే చర్చ

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): రెండున్నర సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కొత్త పీఆర్‌సీకి సీఎం కేసీఆర్ లైన్ క్లియర్ చేయడం వెనక అనేక కారణాలు ఉన్నాయి. ఉద్యోగ ఉపాధ్యాఉల్లో పెరుగుతన్న అసంతృప్తి కారణంగానే సిఎం తక్షణముండుకు వచ్చారని అంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వంపై రోజురోజుకూ వ్యతిరేకత పెరుగుతండడం, ఉద్యోగ సంఘాలు కూడా ఆందోళనబాట పట్టడంతో సీఎం ఆలోచనలో పడ్డారు. దుబ్బాక, జిహెచ్ఎంసి ఫలితాలు కూడా ప్రత్యక్షంగా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. ఇవన్నీ ఆలోచించే సిఎం కెసిఆర్ ఒకడుగు దిగి వచ్చారని అంటున్నారు. అయితే ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రంగానే ఉండడంతో ఏ మేరకు వారి కోర్కెలు తీరుస్తారన్న ప్రశ్న ఉదయిస్తోంది. అయితే వ్యతిరేకత మరీ పెరగకుండా ఉండేందుకు ఇటీవల ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, ఆర్‌టీసీ కార్మికుల వేతనాలను కూడా పెంచుతామని ప్రకటించారు. గురువారం టీఎన్జీఓ, టీజీఓ తదితర సంఘాల నాయకులతో సీఎం సమావేశం నిర్వహించి ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీఆర్‌సీ ద్వారా ఎంత ఫిట్‌మెంట్ ఇస్తారనే అంశం చర్చకు రాకపోగా అందరికి ఆమోదయోగ్యం ఉండే విధంగా పీఆర్‌సీ ఉంటుందని సీఎం చెప్పినట్లుగా ఆయా సంఘాల నాయకులు చెబుతున్నారు. ఈ మేరకు ఆయన రోడ్‌మ్యాప్ ఖరారు చేశారు. గురువారం నాటితో పీఆర్‌సీ కమిటీ నివేదికను సమర్పించే గడువు ముగియనుండడంతో నివేదికను తెప్పించుకోవాలని సీఎం రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిని ఆదేశించడం, బిశ్వాల్ కమిటీ నివేదికను అందించడం చకచకా సాగిపోయాయి. ఆ నివేదికపై జనవరి మొదటి వారంలో అధ్యయనం చేస్తామని, రెండవ వారంలో సంబంధిత అధికారులు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో మరోసారి చర్చలు జరపనున్నామని, మూడో వారంలో పీఆర్‌సీ ప్రకటించేందుకు ప్రభుత్వం సన్నద్ధం అవుతున్నదని ఉద్యోగ సంఘాల నాయకులు చెబుతున్నారు. అయితే గురువారం సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌లో టీఎన్జీఓ, టీజీఓ తదితర సంఘాల నాయకులతో సమావేశమైన సందర్భంగా ఉద్యోగుల సమస్యలపై పెద్దగా చర్చించ లేదని అంటున్నా. ఇకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటినుంచి ఇప్పటివరకు కొత్త పీఆర్‌సీని ప్రకటించలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేసిన చివరి 11వ పీఆర్‌సీ గడువు 2018 జూన్ నెలాఖరున ముగిసింది. దీనికంటే ముందే సీఎం ముగ్గురు సభ్యులతో ఒక పీఆర్‌సీ కమిటీని నియమించారు. ఈ కమిటీ అన్ని ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించడంతో పాటు ఉద్యోగుల అభిప్రాయాలను కూడా తీసుకున్నారు. కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం స్వీకరించలేదు. 2018 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రెండోసారి అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ నూతన పీఆర్‌సీని ప్రటిస్తుందని ఉద్యోగులు ఆశించారు. కానీ రెండున్నరేళ్లు ఎలాంటి ఐఆర్ లేకుండా సాగదీస్తూ వచ్చింది. వీఆర్ఓలను రెవెన్యూ శాఖలోనే కొందరిని సర్దుబాటు చేసి మిగిలిన వారిని ఇతర శాఖలకు బదిలీ చేయనున్నారని చెబుతున్నా అదీ ముందుకు సాగడం లేదన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కూడా సీఎం సమావేశం కానున్నారని అంటున్నారు. ఉపాధ్యాయులకు చాలాకాలంగా పదోన్నతులు కల్పించకపోవడంతో చాలామంది ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. కొందరైతే పదోన్నతులు పొందకుండానే ఉద్యోగ విరమణ పొందారు. రెండు రోజులుగా సీఎం ఉద్యోగుల వేతనాల గురించి ప్రకటనలు చేస్తుండడంతో ఉద్యోగుల్లో వేతనాల పెంపుపై ఆశలు రేకెత్తుతున్నాయి. అయితే ఏ మేరకు ఇది ముందుకు కదులుతుందో అన్నది చూడాలి.

కార్మికులకు పుణ్యక్షేత్రాల పర్యటన

యూపి సర్కార్ యాత్రా యోజన కార్యక్రమం

లక్నో,జనవరి1(ఆర్ఎన్ఎ): ప్రైవేటు సంస్థల్లో పనిచేసే కార్మికులు, చిరుద్యోగుల కోసం ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం స్వామి వివేకానంద ఇతిహాసిక్ పర్యటన్ యాత్రా యోజనను తీసుకొచ్చింది. ఈ నెల 24న యూపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పథకానికి సంబంధించిన ఎంపిక పక్రియను ప్రారంభించనుంది. రాష్ట్ర కార్మిక సంక్షేమ మండలిలో నమోదు చేసుకున్న 1.5 కోట్ల మంది కార్మికులకు ఈ పథకం కింద లబ్ది చేకూరనుంది. ఉత్తరప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి చైర్మన్ సునీల్ భరాలా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని వ్యాపార సంస్థలు, ఫ్యాక్టరీలు, వర్క్ షాప్‌లలో పనిచేస్తున్న కార్మికులు, చిరుద్యోగులు కోసం ప్రభుత్వం ఈ నూతన పథకాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. ప్రభుత్వం ఎంపిక చేసిన ప్రదేశాలకు వెళ్లడం కోసం కార్మికులు, చిరుద్యోగులకు ఒక్కొక్కరికి రూ.12,000 చొప్పున చెల్లించనున్నారు. అయోధ్య, మథుర, ప్రయాగ్‌రాజ్, వారణాసి, హస్తినాపూర్, గోరఖ్‌నాథ్, శాకంబరీ దేవి దేవాలయం, వింధ్యవాసినీ దేవి దేవాలయం, ఆగ్రా యూపీ ప్రభుత్వం ఎంపికచేసిన యాత్రా ప్రదేశాల్లో ఉన్నాయి.

పల్లె ప్రగతితో మారుతున్న గ్రామాలు

స్వచ్ఛ గ్రామాల ఆదర్శంకాబోతున్నాయి

కెసిఆర్ లక్ష్యాల మేరకు కృషి జరుగుతోంది

పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి వెల్లడి

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా, స్వచ్ఛ గ్రామాలను తయారు చేసుకోవాలన్న సంకల్పంతో చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం తెలంగాణలో మంచి ఫలితాలను సాధించిందని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రజలను గ్రామాల అభివృద్ధిలో భాగస్వాములను చేయడం, గ్రామాల పారిశుద్యానికి ప్రాధాన్యం ఇవ్వడమన్న సంకల్పంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నామన్నారు. ప్రజలు పూర్తి స్థాయిలో మద్దతుగా నిలిచి ఎక్కడికక్కడ తమ గ్రామాలను స్వచ్ఛంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నిజానికి ప్రజల భాగస్వామ్యం లేకుండా చేసే ఏ కార్యక్రమం కూడా విజయం సాధించదు. ఇది గమనించిన సిఎం కెసిఆర్ వారిని భాగస్వాములను చేసే సంకల్పంతో దీనిని విజయవంతం చేశారు. గ్రామాలను మెరుగుపరచడానికి అంకితభావం, కట్టుబాటు, చిత్తశుద్ధితో ప్రయత్నాలు జరుగుతున్నట్లు వెల్లడించారు. గ్రామాలను అభివృద్ధ ఇచేయడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ తీసుకున్న ఈ కార్యక్రమంతో గ్రామాల్లో గణనీయమైన మార్పులు వస్తున్నాయన్నారు. ఇటీవలి కాలంలో వివిధ సమస్యలను దృష్టిలో పెట్టుకుని చేసిన ఈ ప్రయత్నం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిమంత్రం కావాలి. ఇంత వరకు డంపింగ్ యార్డులు, వైకుంఠధామాల నిర్మాణం ప్రారంభించని గ్రామాల్లో వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడం చేయబోతున్నామని అన్నారు. అలాగే ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా అభివృద్ధికి బాటలు వేస్తున్నామని అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం ద్వారానే గ్రామ స్వరాజ్యం సిద్ధించ గలదు. గ్రామాలు బాగుపడితేనే దేశం ఆర్థికంగా పటిష్టం అవుతుంది. గ్రామాలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటాయి. పల్లెలు పచ్చగా ఉంటేనే రోగాలు దరిచేరవు. ఈవిషయాన్ని గమనించిన సిఎం కెసిఆర్ పల్లెలను ప్రగతి బాటన పరుగులు పెట్టించే లక్ష్యంతో గ్రామప్రణాళికకు శ్రీకారం చుట్టారని ఎర్రబెల్లి అన్నారు. విద్యతో పాటు విజ్ఞానం కూడా అందరికీ చేరేలా చూడాలని కెసిఆర్ తెలిపారు. వ్యవసాయంతో సహా గ్రామాల వికాసానికి చర్యలు చేపట్టారు. గ్రామాలను పరిపుష్టం చేసే దిశగా అనేక కార్యక్రమాలు సాగుతున్న తీరు ఇరత రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని అన్నారు. తెలంగాణలో మిషన్ కాకతీయ,మిషన్ భగీరత కార్యక్రమాలు విజయవంతం అయి వాటి ఫలాలను ప్రజలు అందుకుంటున్నారని అన్నారు. నిరంతర విద్యుత్ రావడంతో గ్రామాల్లో పరిస్థితి మారింది. వ్యవసాయానికి పెద్ద ఎత్తున కృషి జరుగుతోంది. అందుకే కంది ,మిర్చి, పసుపు పంటల దిగుబడి పెరిగింది. వరి ధాన్యం దిగుబడులు పెరుగుతున్నాయి. బీళ్లు బారిన తెలంగాణ భూములను సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో, గొంతెండుతున్న జనం కష్టాలను తీర్చాలన్న సంకల్పంతో ప్రారంభించిన పథకాలు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలని ఎర్రబెల్లి అన్నారు. సుదీర్ఘకాలం తరవాత గ్రామీణాభివృద్ధి దిశ గా కెసిఆర్ కీలక చర్యలు చేపడుతున్నారు. పల్లె ప్రజలను పట్టిపీడిస్తున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం పలు కార్యక్రమాలను ముందుకు తీసుకువస్తున్నామని మంత్రి వివరించారు.

వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా తీర్మానించాలి

ప్రత్యేక అసెంబ్లీ సెషన్ కోసం సిఎంకు స్టాలిన్ లేఖ

చెన్నై,జనవరి1(ఆర్ఎన్ఎ): వచ్చే ఏడాది ప్రథమార్ధంలో తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో అధికార అన్నాడీఎంకే, ప్రతిపక్ష డీఎంకే ఒకరిపై మరొకరు ఎత్తులు పైఎత్తులు వేస్తున్నారు. డీఎంకే వ్యవసాయ చట్టాల విషయంలో అన్నాడీఎంకేను ప్రధానంగా టార్గెట్ చేస్తున్నది. బీజేపీ మిత్రపక్షమైన అన్నాడీఎంకే వివాదాస్పద వ్యవసాయ చట్టాలపై ఎలాంటి వైఖరి వెల్లడించకపోవడంతో.. ఈ అంశాన్ని హైలెట్ చేసి వచ్చే ఎన్నికల్లో రైతుల ఓట్లు కొల్లగొట్టాలని డీఎంకే భావిస్తున్నట్లుగా తెలుస్తున్నది.

అన్నాడీంఎకే, డీఎంకే మధ్య చోటుచేసుకుంటున్న తాజా పరిణామాలను బట్టి చూస్తే ఈ విషయం స్పష్టంగా తెలుస్తున్నది. తాజాగా నూతన సంవత్సారన్ని పురస్కరించిఉకుని డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ వ్యవసాయ చట్టాలకు సంబంధించి ముఖ్యమంత్రి ఎడప్పడి పళనిస్వామికి లేఖ ర

సిఎస్‌కు నివేదిక ఇచ్చిన బిశ్వాల్ కమిటీ

వారం రోజుల్లో పరిశీలించనున్న సోమేశ్

హైదరాబాద్, జనవరి 1 (ఆర్ఎన్ఎ): సీఎస్ సోమేష్‌కుమార్‌కు పీఆర్సీ కమిటీ నివేదికను బిశ్వాల్ కమిటీ సీఎస్‌కు ఇచ్చింది. ఈ నివేదికను సీఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించనుంది. వారంపాటు బిశ్వాల్ కమిటీ రిపోర్టును పరిశీలించనున్నారు. అనంతరం జనవరి రెండో వారంలో ఉద్యోగ సంఘాలతో సీఎంవో భేటీ కానుంది. మూడోవారంలో పీఆర్సీ ప్రకటన వెలువడే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గతంలో 43శాతం ఫిట్‌మెంట్‌ను ప్రభుత్వం ఇచ్చింది. ఫిట్‌మెంట్‌పై మూడు శ్లాబులను ప్రభుత్వానికి సమర్పించాలని కమిటీ సూతప్రాయంగా నిర్ణయించింది. ప్రభుత్వం సూచించిన అంకెల ఆధారంగా నివేదికకు తుది రూపు ఇచ్చినట్లు తెలుస్తోంది. ప్రధానంగా వేతన సవరణతోపాటు పదవీ విరమణ వయసు పెంపు, కేడర్ పోస్టుల అంశాలను నివేదికలో ప్రస్తావించినట్లు సమాచారం. 32 నెలల కిందట సీఆర్ బిశ్వాల్ చైర్మన్‌గా, ఉమామహేశ్వరరావు, మహ్మద్‌అలీ రఫత్ సభ్యులుగా ప్రభుత్వం తొలి పీఆర్‌సీని వేసింది. దీని గడువు ఈ నెల 31తో ముగియనుంది.

కొత్త సచివాలయ నిర్మాణానికి తొలగిన అడ్డంకి

అనుమతులు ఇచ్చి కేంద్ర పర్యావరణశాఖ

హైదరాబాద్, జనవరి 1 (ఆర్ఎన్ఎ):తెలంగాణ కొత్త సచివాలయ నిర్మాణానికి మార్గం సుగమమైంది. కొత్త సచివాలయ నిర్మాణానికి కేంద్ర పర్యావరణశాఖ అనుమతిచ్చింది. ఇప్పటికే సచివాలయ నిర్మాణానికి హైకోర్టు అనుమతిచ్చింది. ఆధునిక హంగులతో కొత్తగా సమీకృత సచివాలయాన్ని ప్రభుత్వం నిర్మించ బోతుంది. ఎలాంటి వాస్తు దోషం లేకుండా నిర్మించాలన్నది సీఎం కేసీఆర్ కోరిక. ఇందుకు రూ.400 కోట్ల నుంచి రూ.500 కోట్ల వరకు ఖర్చవుతుందని అంచనా. మొత్తం 6 అంతస్తుల్లో 7 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో దీర్ఘచతురస్రాకారంలో కొత్త సచివాలయాన్ని నిర్మించనున్నారు. మంత్రుల పేషీల్లోనే ఆయా శాఖల కార్యదర్శులు, సెక్షన్ కార్యాలయాలు ఉండేలా నిర్మిస్తారు. సీఎం ప్రవేశించడానికి ప్రత్యేక ద్వారం ఉంటుంది. మొత్తంగా 27 ఎకరాల స్థలంలో సమీకృత సచివాలయ భవనం కోసం 20శాతమే వినియోగంచనున్నారు. ఇప్పటికే భవనాలను నేలమట్టం చేసి కొత్త సచివాలయ నిర్మాణ బాధ్యతలను శాపూర్‌జీ పల్లంజీ దక్కించుకుంది

నూతన సంవత్సరాన్ని ఆహ్వానించిన న్యూజిలాండ్

బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేసిన ప్రజలు

హైదరాబాద్, జనవరి 1 (ఆర్ఎన్ఎ): 2021 సంవత్సరాన్ని ఘనంగా స్వాగతించిన ప్రపంచంలోని మొదటి దేశంగా న్యూజిలాండ్ నిలిచింది. ఇటీవల రెండవసారి కొవిడ్- 19 వ్యాప్తిని ఓడించిన దేశంగా నిలిచిన న్యూజిలాండ్.. నూతన సంవత్సరాన్ని అద్భుతమైన బాణసంచా ప్రదర్శనతో ఆహ్వానించింది. కొత్త సంవత్సరం వేడుకల విజువల్స్ బాణాసంచా ప్రదర్శనను చూడటానికి వాటర్ ఫ్రంట్ వద్ద భారీ సంఖ్యలో జనం గుమిగూడారు. న్యూజిలాండ్‌లో బాణసంచా ప్రదర్శన ఈ సంవత్సరం ప్రపంచంలోనే అతిపెద్ద న్యూ ఇయర్ బాణసంచా ప్రదర్శన అవనున్నది. ఇతర దేశాలలో ఎక్కువ మంది మహమ్మారికి గురవుతుండటం, అలాగే ఉత్సవాలపై ఆంక్షలు విధించడంతో టపాసులు కాల్చే అవకాశం ఉండనందున న్యూజిలాండ్ ఉత్సవాలు రికార్డు ప్రదర్శన కానున్నాయి. ఆక్లాండ్‌లో నూతన సంవత్సరం వేడుకలు అంబురాన్నంటాయి. వేలాది మంది జనం గుమిగూడి పెద్ద పెట్టున అరుస్తూ కొత్త సంవత్సరాన్ని స్వాగతిస్తూ ఎంజాయ్ చేశారు.

భయంకరమైన టెర్రర్ దాడికి గురైన క్రైస్ట్‌చర్చ్ వద్ద 2021 కు స్వాగతం పలకడానికి బాణసంచా ప్రదర్శనను వైభవంగా నిర్వహించింది. కొత్త సంవత్సరం ఆహ్వానించే ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినట్లు సిటీ కౌన్సిల్ మేనేజర్ తాన్య కోకోజిక్ చెప్పారు. దేశవ్యాప్తంగా కివీస్ 2020 కు వీడ్కోలు పలకడానికి మరియు కొత్త సంవత్సరంలో స్వాగతం పలకడానికి పార్టీలు వేస్తున్నారు. సిడ్నీ కంటే రెండు గంటల సమయం ముందున్న న్యూజిలాండ్‌లో తొలుత నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. 2021 లో స్వాగతం పలికిన మొట్టమొదటి దేశం సమోవా రాజధాని నగరం అపియాలో బాణసంచా ప్రదర్శనతో దేశం నూతన సంవత్సరాన్ని గుర్తించింది.

కరోనా పోరులో జిల్లా పోలీసులు అందించిన సేవలను చాలా గొప్పది

-రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి):కరోనా మహమ్మారి పోరులో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉంటూ ఎలాంటి భయం లేకుండా ప్రజలకు జిల్లా పోలీసులు అందించిన సేవలను చాలా గొప్పది అని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే కొనియాడారు. శుక్రవారం నూతన సంవత్సరం 2021 సందర్భంగా జిల్లాలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కరోనా మహమ్మారి పోరులో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉంటూ ఎలాంటి భయం లేకుండా ప్రజలకు జిల్లా పోలీసులు అందించిన సేవలను చాలా గొప్పది అని కొనియాడారు. గడిచిన సంవత్సరం పోలీసు శాఖలో ఎన్నో నూతన ఒడవడికలను, ఆధునాతన సాంకేతికతను అందించడమే కాకుండా సిబ్బంది పూర్తి స్థాయి కార్య నిబద్ధతను ప్రదర్శించుటకు ఎంతో దోహద పడిందిని ఈ నూతన సంవత్సరం కూడా జిల్లా పోలీస్ సిబ్బంది అదేశైలిలో వారి వారి విధులను నిర్వర్తిస్తూ జిల్లాలో నేర శాతాన్ని నియంత్రించి ప్రజలకు మరింత చేరువ అవ్వాలని సూచించారు.కొత్త సంవత్సరపు సందర్భంగా జిల్లా పోలీస్ అన్ని విభాగాలలో అన్ని స్థాయిలలో అధికారులు,సిబ్బంది గోల్ సెట్టింగ్ చేసుకొని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె.సురేష్ కుమార్ , డీఎస్పీలు చంద్ర శేఖర్ ,చంద్రకాంత్ , ,ఆర్ఐలు సీఐ లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా నూతన సంవత్సరం వేడుకలు

-జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

రాజన్న సిరిసిల్ల, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి):జిల్లా వ్యాప్తంగా నూతన సంవత్సరం వేడుకలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే గారు అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం,త్రిబుల్ రైడింగ్, అతివేగం అజాగ్రత్తగా వాహనాలు నడిపిన పలు వాహనాలను గుర్తించడం జరిగిందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా నిన్న రాత్రి నిర్వహించిన డ్రైవ్ లో 35 మంది పట్టుబడడం జరిగిందని తెలిపారు. అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించడంతోపాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. అదికారులు,సిబ్బంది ని బృందాలు గా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించామని వివరించారు.

కొత్త ఏడాదితో ఆలయాలకు పోటెత్తిన భక్తులు

యాదాద్రికి భారీగా తరలివచ్చిన భక్తజనం
జంటనగరాల్లో ఆలయాకు కొత్త శోభ
కరోనా పీడ వదలాలంటూ వేడుకున్న భక్తులు

హైదరాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): కొత్త ఏడాదికి ఘన స్వాగతం పలికిన ప్రజలు దైవ దర్శనం కోసం ఆలయాలకు పోటెత్తారు. కరో పీడను వదిలించాలని కోరుకుంటూ ఆలయ దర్శనం చేసుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆలయాలూ భక్తులతో కిటకిటలాడాయి. కుటుంబసభ్యులతో కలిసి విద్యార్థులు, యువత దైవ దర్శనం చేసుకుని కొత్త ఏడాదిలో అంతా మంచే జరగాలని ప్రార్థించారు. నూతన సంవత్సరం నేపథ్యంలో యాదాద్రిలో భక్తుల రద్దీ పెరిగింది. శ్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. స్వామివారి ధర్మ దర్శనానికి 2 గంటల సమయంలో, ప్రత్యేక ప్రవేశ దర్శనానికి గంట సమయం పడుతోంది. ఆలయ అధికారులు భక్తులకు లఘు దర్శనం కల్పిస్తున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా కొండపైకి వాహనాలను అనుమతించ లేదు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుంచి స్వామివారి దర్శనానికి అనుమతినిచ్చారు. హైదరాబాద్‌తో పాటు యాదాద్రి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామిని దర్శించుకోటానికి భక్తులు పోటెత్తడంతో క్యూలైన్లు నిండిపోయాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే ఆలయానికి తరలివచ్చిన భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి కొత్త ఏడాది అంతా మంచే జరగాలని వేడుకున్నారు. చిక్కడపల్లి,హిమాయత్ నగర్, జూబ్లీహిల్స్ వేంకటేశ్వరాలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది.

ఫిల్మ్ నగర్ దైవ సన్నిధానంలో స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. పరస్పరం ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాలకు భక్తులు భారీగా తరలివచ్చారు. మాస్కులు ధరించి ఆలయాలకు తరలి వచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, వ్యాపారులు ఇలా వివిధ రంగాలకు చెందిన వారంతా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నగరవ్యాప్తంగా ఉన్న పలు ఆలయాల్లో కూడా భక్తుల రద్దీ పెరిగింది. చిలుకూరు బాలాజీ ఆలయానికి భక్తులు పోటెత్తారు. దీంతో ప్రదక్షిణలు నిలిపివేసి నేరుగా దర్శనం కల్పించారు. డిడి కాలనీ అహోబిల నారసింహ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సరంతో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. చిన్నాచితక ఆలయాల్లో కూడా భక్తులు పోటెత్తారు. అదే విధంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై ఉన్న దుర్గమ్మ ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించు కుంటున్నారు. కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని పండితులు ఆశీర్వదించారు. నూతన సంవత్సరంతో పాటు భవానీదీక్షావరుల రాకతో విజయవాడ ఇంద్రకీలాద్రిపై రద్దీ పెరిగింది. కొత్త ఏడాది ఆరంభమైన రోజు కావడంతో జనవరి 1న సాధారణ భక్తులు దుర్గమ్మ ఆలయానికి పోటెత్తుతుంటారు. ఏటా కనీసం లక్ష మందికి పైగా సాధారణ భక్తులు తరలి వస్తుంటారు. అయితే కరోనా కారణంగా రద్దీ తగ్గింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీనికితోడు గతంలో కంటే ప్రస్తుతం క్యూలైన్లను పటిష్టంగా నిర్మించారు. భక్తులు ఎవరూ క్యూలైన్లను దాటి బయటకు రాకుండా ఉండేలా ఏర్పాట్లు చేసారు.

పల్లె ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాలి

సర్పంచ్‌లు బాధ్యతతో ముందుకు సాగాలి
నీటి సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి
నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జడ్పీ ఛైర్మన్

జనగామ,జనవరి1(ఆర్ఎన్ఎ): పల్లె ప్రగతి కోసం చేపట్టిన ప్రగతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని జడ్పీచైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాలు బాగు పడాలంటే ప్రణాళిక మేరకు ముందుకు సాగాల్సి ఉందన్నారు. జనగామ జిల్లా పేరును నిలబెట్టే ప్రయత్నం చేయాలన్నారు. ఈ మేరకు ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు సర్పంచులను సమన్వయం చేసుకుని పారిశధ్యం, వైకుంఠధామాల నిర్మాణం తదితర కార్యక్రమాలు సాగుతాయని అన్నారు. చెట్లను పెంచినట్లయితే సకాలంలో వర్షాలు కురుస్తాయని, రైతుల భూముల్లో ఫాంపాండ్‌లు, ఇంకుడుగుంతలు తప్పని సరిగా నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేసిన 30రోజుల కార్యక్రమంలో గ్రామంలోని పారుశుధ్యం, నీటి సంరక్షణ చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. కరువు జిల్లా పేరును తీసేయాలని అందుకు తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండించాలని రైతులను కోరారు. జనగామ జిల్లాలో ప్రతీ వర్షపు నీటి బొట్టు వృధాగా పోకుండా భూగర్భంలో ఇంకేలా ఒడిసిపట్టే బృహత్తర కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యం తో ఉద్యమంలో చేపట్టాలని జెడ్పీచైర్మన్ పాగాలపిలుపునిచ్చారు. తీవ్ర నీటి ఎద్దడితో అల్లాడే ఎగువ ప్రాంతాన్ని కేంద్రం జలశక్తి అభియాన్ కింద ఎంపిక చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడి కరువు, దుర్భిక్ష పరిస్థితులు దేశం గుర్తించిందని, అయితే అధికారులు, ప్రజల నీటి సంరక్షణ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఇప్పటికే నీటి సంరక్షణ కోసం జిల్లాలో రూ.2కోట్లు చేశామని అన్నారు. భూగర్భంలో జలసంపద అడుగంటి పోవడానికి ప్రధాన కారణం అడవుల శాతం తగ్గిపోయి వర్షాలు సమృద్ధిగా కురియక పోవడం అన్నారు. లభ్యమవుతున్న నీటిని పొదుపుగా వాడుకుంటూ వర్షం కురిసిన సమయంలో ప్రతీ చుక్కను కాపాడుకుంటే తప్ప భవిష్యత్ ఉండదన్నారు. నీటి సంరక్షణ పనులు చేపట్టాలంటే ఎంతో ఖర్చుతో కూడుకున్నదని అందుకే వరుణుడు కరుణించినప్పుడే ఒడిసిపట్టుకునే చర్యలను ప్రారంభించాలన్నారు. ఒకపక్క ఉన్న నీటిని కాపాడుకుంటూ మరొపక్క వర్షపునీరు వృధాగా పోకుండా సంరక్షించుకునే దిశగా గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని కోరారు. పంటలకు కోతుల వల్ల తీవ్రనష్టం వాటిల్లుతుందన్న దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కోతుల బెడద నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయం ప్రధాన వృత్తిగా జీవించే రైతులకు మరింత అండగా నిలిచేందుకు ఉపాధిఏమి పథకాన్ని వ్యవసాయం, అనుబంధంగా మరిన్ని పనులకు అనుసంధానం చేయాలని కోరారు. నీటిని వృథా చేయకుండా వేస్టేజీ వాటర్‌ను సైతం సద్వినియోగం చేసుకునేలా అధికారుల సూచనలు పాటించి రాబోయే తరాలకు కానుక ఇవ్వాలన్నారు. కరువు జిల్లా అని ఇక్కడి వారందరికి తెలుసు కరువును పారదోలడానికి విరివిగా చెట్లను నాటి, వాననీటిని ఒడిసిపట్టాలన్నారు. అందుకు సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా తీసుకోని కాళేశ్వరంలో నీటిని ఒడిసిపట్టినట్లు ప్రజలు వాన నీటిని ఒడిసిపట్టి నీటి నిల్వలను పెంపొందించు కోవాలన్నారు. ప్రతీ ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించుకుని ప్రతీ నీటి బొట్టు బయటకు పోకుండా భూమిలోపలికి పోయేటట్లు చేసుకోవాలని తెలిపారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రజలు సహకరించాలన్నారు.

పోలీసుల పగడ్బందీ చర్యలతో పాశ్చాత్య చిందులు, విందులకు చెక్

కరీంనగర్ కమిషనరేట్‌లో ప్రశాంతంగా నూతన సంవత్సరం వేడుకలు

కరీంనగర్, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి):.ఈ సంవత్సరం నూతన వేడుకల సందర్భంగా ఎలాంటి అపశ్రుతులు చోటుచేసుకోకుండా పోలీసులు తీసుకున్న పలు మందస్తుచర్యలతో పాటు గురువారంనాడు సాయంత్రం నుండి శుక్రవారం ఉదయం వరకు కొనసాగించిన వివిధ రకాల ప్రత్యేక తనిఖీలు, అమల్లో ఉన్న ఉత్తర్వులను కఠినంగా అమలుచేయడం నిబంధనలను విస్మరించిన వారిపై చర్యలు తీసుకోవడంతో ప్రశాంతంగా ముగిసాయి. జిల్లాల పునర్విభజన తర్వాత ఏర్పాటైన పోలీస్ కమిషనరేట్ ప్రారంభం నుండి నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటలు చేసుకోకుండా పోలీసులు పగడ్బందీ చర్యలను కొనసాగిస్తూ రావడంలో సఫలీకృతమయ్యారు.

గతంలో నూతన సంవత్సరం వేడుకలు అంటేనే ఏతల్లికో ఏదోరీతిలో జరిగిన సంఘటనల్లో ప్రాణాలు కోల్పోయి కడుపుకోతను మిగిల్చేవి. ఓవైపు పటిష్టచర్యలు తీసుకుంటూనే మరోవైపు రేయింబవళ్ళు సిసి కెమెరాల నిఘాలో కదలికలను పసిగడుతూ, టెక్నాలజీ వినియోగంతో ముందుకుసాగడంతో పాశ్చాత్య దేశాలను సంస్కృతిని అనుసరిస్తూ నిర్వహించే విందులు,చిందులకు చెక్‌పెట్టారు. అమల్లో ఉన్న ఉత్తర్వులు, రోడ్డునియమనిబంధనలు ఉల్లఘించిన వారిపై చర్యలు తీసుకోవడంతో కేరింతలు కొడుతూ ద్విచక్రవాహనాలపై వెళుతూ ర్యాలీలు నిర్వహించడం, అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు కారకులయ్యేవారు ఈ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా పోలీసులు తీసుకున్న వివిధ రకాల చర్యల ప్రభావంతో రోడ్లెక్కేందుకు సాహసించలేదు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో 346మంది పట్టివేత

అయినా 346మంది మద్యంసేవించి వాహనాలను నడుపి డ్రంకెన్‌డ్రైవ్‌లో పట్టుబడ్డారు. మద్యంసేవించి వాహనాలు నడిపి పట్టుబడిన వారికి కుటుంబసభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి కోర్టులో హాజరుపరుచనున్నారు. రోడ్డు నియమనిబంధనలకు ఉల్లఘించిన 383వాహనాలను సీజ్ చేశారు. 280మంది ఈ-చలాన్లను విధించారు. ఈ-పెట్టీకేసులు 04, బహిరంగ ప్రదేశాల్లో మద్యంసేవించిన 09కేసుల్లో 24మందిపై కేసులను నమోదు చేశారు. ఇసుక అక్రమరవాణాకు పాల్పడుతున్న 05ట్రాక్టర్లను పట్టుకున్నారు.

అన్నివర్గాల ప్రజలు పోలీసులకు సహకరించారు

నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తుగా తీసుకున్న చర్యలతోపాటు గురువారం సాయంత్రం నుండి శుక్రవారం ఉదయం వరకు కొనసాగించిన ప్రత్యేక తనిఖీలు ప్రభావంచూపాయి. అన్నివర్గాలకు చెందిన ప్రజలు పోలీసులకు తమవంతు సహకారం అందించడం వల్లనే నూతన సంవత్సరం వేడుకలను శాంతియుతవాతావరణంలో జరిగేందుకు తాముతీసుకున్న చర్యలు ఫలితాలనిచ్చాయని కరీంనగర్ పోలీస్ కమిషనర్ విబి కమలాసన్‌రెడ్డి అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో ఇదే సహకారాన్ని భవిష్యత్‌లోనూ కొనసాగించి పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్సిపల్ ఎన్నికలే లక్ష్యంగా కార్యక్రమాలు

పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు
మంత్రి పువ్వాడ వ్యూహాత్మక అడుగులు

ఖమ్మం,జనవరి1(ఆర్ఎన్ఎ): ఖమ్మంలో వివిధ మున్సిపాలిటీల్‌లో అధికార టిఆర్ఎస్ అనధికార ప్రచార వేగాన్ని పెంచింది. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమం ఏదైనా ప్రభుత్వ పథకాలను ప్రస్తావిస్తున్నారు. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇదే లక్ష్యంతో పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పట్టణాల అభివృద్ధిని టిఆర్ఎస్ మాత్రమే చేయగలదని చెబుతున్నారు.

అభివృద్ధికి అందరం చేయిచేయి కలుపుదామని పిలుపునిచ్చారు. పట్టణాన్ని సుందరీకరిం చడమే కర్తవ్యమన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని, మినీ స్టేడియం, మినీ ట్యాంక్‌బండ్, మోడల్ కూరగాయల మార్కెట్ రూపుదిద్దుకుంటున్నాయని అన్నారు. పట్టణప్రజల ఆశీర్వాదంతో మరింత అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష ఉందన్నారు.

సీఎం కేసీఆర్ తెలంగాణాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందుకు తీసుకొచ్చారన్నారు. మునిసపల్ ఎన్నికల్లో నాయకులు మెచ్చిన వారిని కాకుండా ప్రజలు మెచ్చిన వారినే అభ్యర్థులుగా బరిలో నిలుపుతామని పరోక్షంగా సంకేతాలు ఇస్తున్నారు.

ప్రజాపి ాతం కోరే వారే రాజకీయాల్లో రాణిస్తారని, ప్రతి వార్డులో ప్రజల మనస్సును గెలిచిన వారినే బరిలోకి దింపుతామంటున్నారు. పట్టణంలో మట్టిరోడ్లు లేకుండా చేస్తామన్నారు. పట్టణాభివృద్ధిలో ఏ మాత్రం వెనుకాడకుండా ముందుకు సాగుతున్నామని, సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. పట్టణ ప్రజలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రకారం ఆలోచించి టిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు.

పీకలదాకా తాగి స్పీడ్‌గా డ్రైవింగ్

పంట పొలాల్లోకి దూసుకెళ్లిన కారు

నిజామాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): అసలే కొత్త సంవత్సరం.. దానిని ఎప్పటికీ గుర్తుండిపోయేలా చేసుకుందామనుకు న్నారో ఏమో! పీకల దాకా తాగి కారు నడిపారు. డ్రైవర్ మత్తులో ఉండటంతో కారు అదుపు తప్పింది. రోడ్డు పక్కనే ఉన్న వరి చేనులోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. బురద పొలంలోకి వెళ్లిన కారు బోల్తా పడిందంటే వారు ఎంత స్పీడ్‌లో ఉన్నారో అర్థంచేసుకోవ చ్చు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా ధర్ప ల్లికి చెందిన శ్రీధర్ గౌడ్‌తోపాటు ఐదుగురు వ్యక్తులు రాత్రి డిచ్‌పల్లి శివారు లోని ఓ తోటలో నూతన సంవత్సర వేడుక లు జరుపుకున్నారు. అనంతరం మద్యం మత్తులో స్వగ్రామానికి బయలుదేరా రు. ఈ క్రమంలో మితిమీరిన వేగంతో దూసు కెళ్తున్న కారు.. ధర్పల్లి మండల కేంద్రంలోని భీమ్గల్‌కు వెళ్లే దారిలో ఓ వరి చేనులోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది. అయితే నేల తడిగా ఉండటంతో వారికి ప్రమాదం తప్పింది. స్వల్పంగా గాయపడినవారు కారును అక్కడే వదిలి వెళ్లిపోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదానికి గురైన కారు నల్లవెల్లికి చెందిన బీ శ్రీధర్ గౌడ్‌దిగా గుర్తించారు. అందులో ఉన్నవారంతా అదే గ్రామానికి చెందినవారని చెప్పారు.

కెసిఆర్ సంకల్పంతోనే బంగారు తెలంగాణ

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన జోగు రామన్న

ఆదిలాబాద్,జనవరి1(ఆర్ఎన్ఎ): సిఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణగా మారుతుందని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. అనేక కార్యక్రమాలతో ఇవాళ తెలంగాణ అన్నపూర్ణగా మారి, రైతుల సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అభిలషించారు. ఇకపోతే ప్రభుత్వం కోటి ఎకరాలకు సాగు నీరు లక్ష్యంగా ప్రాజెక్టుల రీడిజైన్ చేసి నిర్మిస్తుంటే బీజేపీ, కాంగ్రెస్, టీడీపీలు జల రాజకీయం చేసాయని ఆక్షేపించారు. ఇకపోతే కాళేశ్వరానికి జాతీయ హోదా ఇచ్చివుంటే బిజెపి పరపతి పెరిగేదన్నారు. కానీ ఇవ్వకుండా విమర్శలుచేయడం ఎంతవరకు సబబని అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా రాష్ట్రంలో చేపట్టిన అన్ని ప్రాజెక్టులను రానున్న మూడేళ్లలో పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. కోటి ఎకరాలకు సాగునీ రే లక్ష్యంగా ప్రాజెక్టులు కడుతున్నట్లు చెప్పారు. దీన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పొతున్నాయన్నారు. మరో 20 ఏళ్ల పాటు టీఆర్ఎస్ పార్టీ గెలిచి అధికారంలో ఉండి రాష్ట్రం సంపూర్ణ అభివృద్ధి సాధిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టారని కొనియాడారు. ఇకపోతే ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ నేతలు జలరాజకీయాలు మానుకోవాలని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీటిని అందించి రైతుల కళ్లల్లో ఆనందం చూడడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం నీటితో చెరువులు, కుంటలను నింపి ప్రతి ఎకరాకు సాగునీరందించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పల్లె ప్రగతి ప్రణాళికతో గ్రామాల రూపురేఖలు మారనున్నాయని అన్నారు. దీనికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలన్నారు.

ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి

క్షేత్రస్థాయి పరిశీలనతో అధికారుల్లో చలనం

నిర్మల్,జనవరి1(ఆర్ఎన్ఎ): నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో రైతాంగానికి సాగునీరు అందించేందుకు నిర్మిస్తున్న ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలనే లక్ష్యంతో సర్కారు ముందుకు వెళ్తున్నది. ఇప్పటికే ప్రాజెక్టుల పూర్తిపై రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి దృష్టి పెట్టారు. పలుమార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించారు. సాగునీటి పారుదలశాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులు, నిర్మాణ పనులు చేపడుతున్న ఏజెన్సీల సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టారు. పనులు పూర్తి చేసి.. రైతాంగానికి సాగునీరు ఇవ్వాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. న

వైస్‌చాన్సిలర్లు లేక విశ్వవిద్యాలయాల విలవిలలు

కుటుంబ పెద్ద లేని సందర్భంలో గృహంలో క్రమశిక్షణ లోపిస్తుంది. నాయకుడు స్థానం ఖాళీ అయితే ప్రజల్లో ఆత్మవిశ్వాసం సన్నగిల్లుతుంది. అత్యున్నత అధికారి నియమించబడని సందర్భంలో ఇంచార్జ్ అధికారి చేతిలో అధికారం పడితే కార్యదక్షత, వినూత్న క్రియాశీలత, చొరవ తీసుకోవడం, వ్యవస్థలో సమయానుకూల సవరణలు, అభివృద్ధి దిశగా పయనాలు మరియు ఉత్తమ ఫలితాల సాధనలు అందని ద్రాక్షలే అవుతున్నాయని మన అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు రెగులర్ ఉపకులపతులు లేదా వైస్‌చాన్సిలర్స్ (విసి) కొన్ని ఏండ్లుగా నియమించని కారణంగా అనాథ ఉన్నత విద్యా కేంద్రాలుగా మారిపోయాయి. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని అన్ని విశ్వవిద్యాలయాలకు రెగులర్ విసిలను నియమించాలని, లేనియెడల ఉన్నత విద్య కుంటుబడి భవిష్యత్ తరాలను నిర్మించడంలో విఫలం అవుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 'విశ్వ స్థాయి' లేదా 'అంతర్జాతీయ స్థాయి' ఉన్నత విద్యను అందించాల్సిన విశ్వవిద్యాలయాలు రాష్ట్ర స్థాయి విద్యను కూడా అందించలేక పోతున్నాయి. నేటి డిజిటల్ యుగంలో అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడవలసిన విద్యార్థులను నిర్మించవలసిన ప్రస్తుత తెలంగాణ యూనివర్సిటీలు అనేక సమస్యలతో సతమతమవుతూ పతనదిశలో పయనిస్తున్నాయి. బోధన, శోధన మరియు శిక్షణలు అందించాల్సిన ఉన్నత విద్యా క్షేత్రాలు ఆదరణ లేక బిక్కుబిక్కుమంటున్నాయి. నేటి విశ్వవిద్యాలయాలు అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది కొరత మాత్రమే కాకుండా ప్రయోగశాల వసతుల లేమి మరియు నిధుల కొరతతో విలవిలలాడుతున్నాయి. నేటి విశ్వవిద్యాలయ విద్యార్థులే భవిష్యత్ రాజకీయ నాయకులు, అధ్యాపకులు/ఉపాధ్యాయులు, అధికారులు, ఉద్యోగులు, సమాజపు నిర్దేశకులు, బాధ్యతగల పౌరులు మరియు వృత్తి విద్య నిపుణులు అవుతారని నమ్మాలి.

భారతదేశంలో ఉన్న దాదాపు 1000 యునివర్సిటీల్లో 54 కేంద్ర విశ్వవిద్యాలయాలు, 416 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు, 125 డీమ్డ్ యూనివర్సిటీలు మరియు 361 ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు, 159 జాతీయ విద్యా సంస్థలు, 07 రాష్ట్ర విద్యాసంస్థలు నేడు తమ సేవలను 37.4 మిలియన్ల విద్యార్థులకు విస్తరించాయి. మన దేశంలో ఉన్నత విద్య గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఆర్ఈ) 26.3 శాతంగా నవోదవుతున్నది. తెలంగాణలో 24 కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలతో పాటు పలు డీమ్డ్ మరియు ప్రైవేట్ విశ్వవిద్యాలయాల నియంత్రణలో దాదాపు 1500 కళాశాలలు విద్యార్థులకు ఉన్నత విద్య అందుతున్నది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉస్మానియా, కాకతీయ, జెయన్‌టియూ-హెచ్, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, పియస్ తెలుగు, డా:బిఆర్ అంబేద్కర్ ఓపెన్, బాస్ర రాజీవ్‌గాంధీ నాలెడ్జ్ మరియు శాతవాహన యూనివర్సిటీల్లో గత కొన్ని సంవత్సరాలుగా రెగులర్ విసిలు నియమించని కారణంగా ఇంచార్జి ఐఏఎస్ అధికారుల పాలనలో నిస్సహాయ విద్యాలయాలుగా సమస్యల విషవలయాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. కరీంనగర్ శాతవాహన (ఏప్రిల్-2015 నుంచి) మరియు బాసర ఆర్‌జియుకెటి (జనవరి-2015 నుంచి) విశ్వవిద్యాలయాలకు గత 6 సంవత్సరాలుగా రెగులర్ ఉపకులపతులు లేకుండా ఇంచార్జిల పాలనలో నత్త నడక నడుస్తున్నాయి. ఒక విసి పదవి కాలం 3 సంవత్సరాలు ఉంటుందని మనకు తెలుసు. ఈ విశ్వవిద్యాలయాలు ఇద్దరు రెగులర్ విసిల పదవీ కాలాన్ని ఇంచార్జీలతో సరిపెట్టుకోవలసి వస్తున్నది. ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, తెలంగాణ, డా:బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయాలకు జూలై-2019 నుంచి మరియు మహాత్మాగాంధీ యూనివర్సిటీకి జూన్-2019 నుంచి రెగులర్ విసిలు నియమించబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఇంచార్జీ విసిలుగా ఐఏయస్ అధికారులను నియమించి చేతులు దులుపుకుంది. ఐఏయస్ అధికారులకు మాతృశాఖలోనే అపార పని ఒత్తిడి ఉంటుంది. వీరు పక్కం, నెల రోజులకు ఒకసారి కూడా యూనివర్సిటీని దర్శించే సమయం కూడా దొరకడం లేదు. విశ్వవిద్యాలయంలో నెలకొన్న సమస్యలను లోతుగా విశ్లేషించి, సంచలన వాంఛనీయ నిర్ణయాలు తీసుకునే తీరిక మరియు చొరవ ఉండదు. సాధారణ 'బెల్ అండ్ బిల్' సూత్రానికి కట్టుబడి, సమస్యల పరిష్కారాలను మరియు నవ్య ఆలోచనలను వాయిదా వేసేందుకే ఇష్ట పడతారు. 'విశ్వస్థాయి' విద్యాలయాలుగా రాణించాల్సిన మన యునివర్సిటీలు స్థానిక సమస్యలను కూడా అధిగమించే కృషి చేయకపోవడం విచారకరం. బోధన కుంటుబడటమే కాకుండా పరిశోధనలకు మంగళం పాడడం విశ్వవిద్యాలయాల నాణ్యతకు మరకలుగా నిలుస్తున్నాయి. అంతర్జాతీయ స్థాయి పరిశోధనలు, వైజ్ఞానిక సదస్సులు, ఆధునికతను జోడించి రూపొందించాల్సిన సిలబస్ రూపకల్పనలు, పరీక్షల నిర్వహణ, అనుబంధ కళాశాలల పర్యవేక్షణలు, అధ్యాపకులు పరిశోధనల నిమిత్తం గైడ్‌లుగా వ్యవహరించడం లాంటి ప్రత్యేకతలు ఉండాల్సిన విశ్వవిద్యాలయాల్లో అనేక లోటుపాట్లు మరియు వనరుల కొరతలు రాజ్యమేలుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం పలు మార్లు విసిల నియామకాలు చేపట్టామని, త్వరలో నియమిస్తామని ప్రకటించిన ప్రతిసారి అవాంతరాలు వస్తున్నాయి. రేపటి సమాజపు పలురంగాల్లో నాయకత్వం వహించాల్సిన నేటి విశ్వవిద్యాలయ విద్యార్థులకు సరైనా బోధన మరియు మార్గదర్శనం లభించని యేడల సామాజిక క్రమశిక్షణ లోపించి, రేపటి అశాంతికి కారణం అవుతాయి. నేడు విద్యపై పెట్టే పెట్టుబడి, రేపటి శాంతియుత సహజీవనానికి మరియు సమగ్రాభివృద్ధికి ఊతం ఇస్తుంది. విద్య ఎప్పుడూ ప్రభుత్వానికి భారం కాదని, రేపటి తరం వ్యక్తిత్వవికాసమని నమ్మాలి. తల్లితండ్రులుగా పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తాం. ప్రభుత్వ పెద్దలు రాష్ట్ర యువతను తమ కుటుంబ సభ్యులుగా భావించి, వారికి ఉచిత ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అందించే కనీస బాధ్యత తీసుకోవాలి. నేటి అశ్రద్ధ రేపటి యువత అశాంతికి కారణం కారాదు. యువతకు అవసరమైన విద్య, వ్యక్తిత్వం, నైపుణ్యాలు అందించే విశ్వవిద్యాలయ ప్రాంగణాలు సరస్వతి క్షేత్రాలే కాదు, మేధో సంపత్తి కేంద్రాలు కావాలని కోరుకుందాం. త్వరలో అన్ని విశ్వవిద్యాలయాలకు ఉపకులపతుల నియామకాలు చేపట్టి, రాజకీయాలకు దూరంగా ప్రతిభకు దగ్గరగా అత్యున్నత అర్హతగల వారి సేవలను తీసుకోవాలని ఆశిద్దాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

కర్నూలు జిల్లాలో పరువ హత్య కలకలం

ప్రేమ వివాహం చేసుకున్న యువకుడి దారుణ హత్య తన తండ్రి,పెదతండ్రి ఈ హత్యకు కారణమన్న మృతుడి భార్య

కర్నూలు,జనవరి1(ఆర్ఎన్ఎ): కర్నూలు జిల్లాలో పరువు హత్య కలకలం రేపింది. కులాంతర వివాహం చేసుకున్నందుకు ఓ వ్యక్తి బలయ్యాడు. ఆదోనిలో జరిగిన ఈ పరువు హత్య జిల్లాలో కలకలం రేపింది. ఆడమ్ స్మిత్ అనే వ్యక్తిని దుండగులు బండరాయితో కొట్టి చంపారు. మృతుడిని నందవరం మండలం గురజాలకు చెందిన ఫిజియోథెరపి వైద్యుడిగా గుర్తించారు. నెల క్రితం మహేశ్వరి అనే యువతిని స్మిత్ ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం జరిగినప్పటి నుంచి ఆదోని విట్టా కిష్టప్ప నగర్‌లో ఆడమ్ స్మిత్ దంపతులు నివాసం ఉంటున్నారు. ఆదోనిలోని ఓ నర్సింగ్ హోంలో స్మిత్ పనిచేస్తున్నారు. ఆయన ఇంటి నుంచి నర్సింగ్ హోంకు బైక్‌పై వెళ్తుండగా అటకాయించి తలపై బండరాయితో కొట్టి దుండగులు హత్య చేశారు. ప్రేమ వివాహం చేసుకున్నామనే కారణంతో తన కుటుంబ సభ్యులే హత్య చేశారని మృతుడి భార్య ఆరోపించారు. మా నాన్న, పెద్ద నాన్న కలిసి తన భర్తను చంపారని హత్యకు గురైన ఆడమ్ స్మిత్ భార్య మహేశ్వరి ఆరోపించింది. కులాంతర వివాహం చేసుకున్నందుకే తన భర్తను చంపారని ఆవేదన వ్యక్తం చేసింది. తన భర్త చనిపోయినప్పటికీ తాను మాత్రం అత్త మామలవద్దే ఉంటానని ఆమె స్పష్టం చేసింది. వివాహం అయినప్పటి నుంచి తన భర్త మంచిగా చూసుకున్నారని ఆమె వాపోయింది. తాము ఎనిమిదేళ్లుగా ప్రేమించుకుంటున్నామని, అయితే చదువులు పూర్తయి, ఉద్యోగం వచ్చిన తర్వాత పెళ్లి చేసుకుందామని అనుకున్నామని చెప్పింది. ఆడమ్ స్మిత్‌కు ఉద్యోగం వచ్చిన తర్వాత హైదరాబాద్‌లో వివాహం చేసుకున్నామంది. ఈ వివాహం ఇష్టం లేని తమ తల్లిదండ్రుల నుంచి రక్షణ కావాలని పోలీసులను కోరామని, తమ కుటుంబ సభ్యులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారని ఆమె చెప్పింది. అయినా దూరంగా ఉందామనే ఉద్దేశంతో ఆదోనిలో ఉంటున్నా... తమకు ఫోన్లు చేసి బెదిరించారని మహేశ్వరి తెలిపింది. అయినా తన కుటుంబసభ్యులు విడిచిపెట్టలేదని తన భర్తను దారుణంగా చంపారని.. తక్కువ కులం వ్యక్తిని ప్రేమించకూడదా? అంటూ కన్నీటిపర్యంతమైంది. తన భర్తను ఎలాగూ చంపారు. ఒంటరిగా జీవించలేనని, తనని కూడా చంపేయాలని తండ్రిని కోరింది. తాను అత్త మామలతో కలిసి ఊరిలో ఉన్నా బతకనీయరని, వారికి కూడా ప్రాణహానీ ఉందని మహేశ్వరి వాపోయింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి):వేములవాడ పట్టణం తిప్పాపూర్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ పాల్గొని తెలంగాణ తల్లికి పూలమాలవేసి కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ నియోజకవర్గ ప్రజలకు ఆటో యూనియన్ కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ 2020 సంవత్సరం కరోనా మహమ్మారి వల్ల చాలా ఇబ్బందులు పడ్డామని 2021లో కరోనా వ్యాక్సిన్ వచ్చి ప్రజల అందరికీ మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, జేపీసీ కన్వీనర్ నేరెళ్ల తిరుమల గౌడ్, బొజ్జ కనక య్య, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, ఎల్ల పోశెట్టి, నాయకులు వస్తాద్ కృష్ణ,కనికరపు రాకేష్ ,కొలకని రాజు ఆటో యూనియన్ నాయ కులు ఎస్ కె సాబీర్ మర్రి పెల్లి రాజు, సందెల దేవయ్య, ఇల్లెందుల మల్లేశం, బొజ్జ సుకుమార్, సౌజన్, బొడిగె నరసయ్య ,మారన్ రాజారన్, నరసయ్య, ఎండి అజ్మత్ ఉన్నారు.

యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

రాజన్న సిరిసిల్ల, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి):బోయినపల్లి మండలం దుంద్రపల్లి గ్రామానికి చెందిన జంగం నవీన్ గత కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదం లో తన రెండు కాళ్ళు విరగటం తో చాలా ఇబ్బందులు పడుతుండటం తో యువ ఫౌండేషన్ వంతుగా ఆర్థిక సహాయం అందించటం జరిగింది. ఈ సందర్భంగా యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జంగం నవీన్ పరిస్థితి చాలా దయనీయం గా వుంది అని దాతలు కొంతవరకు సహకారం అందించిన కూడా ఇంటికి పెద్ద దిక్కు అవటం తో ఇంట్లో పరిస్థితి దారుణం గా ఉండటం తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు కావున దాతలు ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించి మానవత్వం చాటుకోవాలని, అదేవిదంగా నూతన సంవత్సరం సందర్భంగా యువ ఫౌండేషన్ ద్వారా ఒక గొప్ప కార్యక్రమం తో మొదలు పెట్టాం అని, వేడుకలు అంటూ అధిక మొత్తం లో డబ్బులు వృధా చేయకుండా అందులో నుండి కొంత మొత్తాన్ని సమాజ సేవ కు ఉపయోగించి ఎదుటి వారి మొహాల్లో ఆనందం నింపాలి అని, ప్రతీ ఒక్కరు సేవా గుణాన్ని అలవారుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో యువ ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, కోశాధికారి తడుక గణేష్, కందుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్ణగా ఆరో విడత చర్చలు

సాగు చట్టాల రద్దుపై ప్రతిష్టంభన
కొన్నిఅంశాలపై రెండు వర్గాల మధ్య కుదిరిన సయోధ్య
చర్చలు జనవరి 4న కొనసాగించాలని అభిప్రాయం

న్యూఢిల్లీ,డిసెంబర్31(ఆర్ఎన్ఎ): సాగు చట్టాల రద్దు కు విధివిధానాలు రూపొందించడం, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడమనే రెండు డిమాండ్ల అమలుపై చర్చల్లో ప్రతిష్టంభన నెలకొంది. సాగుచట్టాల రద్దుపై చర్చలు జనవరి 4న కొనసాగించాలని అభిప్రాయానికి రావడమే కీలక పరిణామం.ఇరు వర్గాల మధ్య ఇవి ఆరో విడత చర్చలు. 50% అంశాలపై రెండు వర్గాల మధ్య సయోధ్య కుదిరిందని చర్చల అనంతరం తోమర్ వ్యాఖ్యానించారు. ప్రతిష్టంభన నెలకొన్న మిగతా రెండు డిమాండ్లపై వచ్చే సంవత్సరం జనవరి 4న చర్చిస్తామన్నారు. చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. రెండు అంశాలపై ఇరు వర్గాలు ఒక అంగీకారానికి వచ్చాయి. మూడు వ్యవసాయ చట్టాలు, ఎమ్మెస్పీపై చర్చలు జనవరి 4న కొనసాగుతాయి అన్నారు. కార్పొరేట్ సంస్థ రిలయన్స్ ఆస్తుల విధ్వంసం వరకు సాగిన రైతుల ఆందోళన అదుపు తప్పుతోందని భయపడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ, రైతు సంఘాల నేతల మధ్య చర్చలు సుహృద్భావ వాతావరణంలోనే జరిగాయి. నరేంద్ర సింగ్ తోమర్, పియూష్ గోయల్, సోం ప్రకాశ్ సంయుక్త కిసాన్ మోర్చా ప్రతినిధులైన 40 రైతు సంఘాల నేతలతో బుధవారం ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో మధ్యాహ్నం 2 నుంచి దాదాపు ఐదు గంటల పాటు చర్చలు జరిపారు. రైతు నేతలు కొత్త సాగు చట్టాల రద్దుకు పట్టుపట్టారని, అయితే, చట్టాల వల్ల ప్రయోజనాలను వారికి వివరించామని తెలిపారు. చట్టాలకు సంబంధించి తమ అభ్యంతరాలను నిర్దిష్టంగా తెలపాలని కోరామన్నారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించాలన్న డిమాండ్‌పై కేంద్ర మంత్రి తోమర్ స్పందిస్తూ.. దీనిపై లిఖితపూర్వక హామీ ఇచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో ధర్నా చేస్తున్న వేలాది రైతులపై తోమర్ ప్రశంసలు కురిపించారు. వారు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిరసన తెలుపుతున్నారన్నారు. చలి తీవ్రమవుతున్న దృష్ట్యా.. వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలను ఇళ్లకు పంపించాలని కోరారు. కాగా విద్యుత్ చార్జీలు, పంట వ్యర్థాల దహనంపైనే బుధవారం నాటి చర్చలు ప్రధానంగా జరిగాయని రైతు నేత కల్వంత్ సింగ్ సంధు వెల్లడించారు. చర్చల్లో ప్రభుత్వం వ్యవహరించిన తీరు సానుకూలంగా ఉందని రైతు నేతలు వ్యాఖ్యానించారు. ఎమ్మెస్పీని సమర్ధవంతంగా అమలు చేసేందుకు నిపుణులతో కమిటీ వేస్తామన్న ప్రతిపాదనను తిరస్కరించామని పంజాబ్ కిసాన్ యూనియన్ నేత రుల్దు సింగ్ మాన్సా వెల్లడించారు. ఎమ్మెస్పీకి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెనక్కు తీసుకుంటామని, పంట వ్యర్థాలను దహనం చేసే రైతులకు శిక్ష విధించే నిబంధనను తొలగిస్తూ సంబంధిత ఆర్డినెన్స్‌లో సవరణలు చేస్తామని ప్రభుత్వం ప్రతిపాదించిందన్నారు. కనీస మద్దతు ధర ఇప్పటికే పడిపోయింది. కేంద్రాన్ని ఎలా నమ్మాలి.. కొత్త వ్యవసాయ చట్టాలు అమల్లోకి వచ్చిన తరువాత పరిసహా పలు పంటలను కనీస మద్దతు ధర కన్నా తక్కువకే అమ్మాలని రైతులపై ఒత్తిడి చేస్తున్నారని రైతు నేతలు బుధవారం తెలిపారు. కొత్త వ్యవసాయ చట్టాలు వచ్చిన తరువాత ఉత్తరప్రదేశ్‌లో పంటల మార్కెట్ ధరలు 50శాతానికిపైగా పడిపోయాయి. ఎమ్మెస్పీ కన్నా తక్కువ ధరకే అమ్మాలని రైతులను ఒత్తిడి చేస్తున్నారు. వరి క్వింటాల్‌కు రూ. 800లకు అమ్మాల్సి వస్తోంది. ఈ విషయాలను చర్చల్లో లేవనెత్తుతాం అని చర్చలు ప్రారంభమయ్యే ముందు భారతీయ కిసాన్ యూనియన్ నేత రాకేశ్ తికాయత్ వివరించారు. మా డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించేవరకు ఉద్యమం కొనసాగుతుంది. నూతన సంవత్సర వేడుకలను కూడా ఇక్కడే జరుపుకుంటాం అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రతిపాదనలపై జనవరి 2వ తేదీన రైతు సంఘాల ప్రతినిధులు సింఘు సరిహద్దు వద్ద అంతర్గత చర్చలు జరుపుతారని ఆల్ ఇండియా కిసాన్ సభ నేత హన్నన్ మొల్లా వెల్లడించారు. రైతుల భోజనాన్నే ఆరగించిన మంత్రులు.. ఆరో విడత చర్చల సందర్భంగా రైతు నేతల కోసం దీక్షాస్థలి నుంచి వచ్చిన భోజనాన్నే కేంద్ర మంత్రులు సైతం భుజించారు. చర్చలు ప్రారంభమైన రెండు గంటల తరువాత రైతు నేతలకు నిరసన కేంద్రంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కిచెన్ నుంచి ఒక వ్యాన్‌లో భోజనం వచ్చింది. అదే ఆహారాన్ని చర్చల్లో పాల్గొన్న కేంద్ర మంత్రులు తోమర్, గోయల్, సోమ్ ప్రకాశ్ కూడా స్వీకరించారు. సాయంత్రం ప్రభుత్వం ఆఫర్ చేసిన టీ, స్నాక్స్‌ను రైతు నేతలు తీసుకున్నారు. గత చర్చల సమయంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన భోజనాన్ని రైతు నేతలు తిరస్కరించి, తమ కోసం దీక్షాస్థలి నుంచి వచ్చిన ఆహారాన్నే స్వీకరించిన విషయం తెలిసిందే. రెండు పక్షాల మధ్య నెలకొన్న ఈ సౌహార్ద వాతావరణమే చర్చలు సంతృప్తికరంగా జరిగాయనడానికి సంకేతాలుగా చెప్పవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు.

రైతులకు మేలు చేయని చట్టాలు రద్దు చేయాలి: కేరళ అసెంబ్లీ

కేంద్రం తీసుకొచ్చిన కొత్త వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకిస్తూ ఢిల్లీ సరిహద్దుల్లో అన్నదాతలు చేపట్టిన ఆందోళనలు 36వ రోజుకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా, వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా కేరళ అసెంబ్లీలో విజయన్ ప్రభుత్వం గురువారం ప్రవేశపెట్టిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. రైతులకు మేలు చేయని ఈ చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని కోరుతూ ఈ తీర్మానం ప్రవేశపెట్టారు. వ్యవసాయ రంగంలో దీర్ఘకాలిక గందరగోళానికి ఈ చట్టాలు కారణమవుతాయని రాష్ట్రం ఆందోళన చెందుతున్నట్టు తీర్మానంలో పేర్కొంది. అటువంటి పరిస్థితిని ముఖ్యంగా కోవిడ్ మహమ్మారి సంక్షోభం సమయంలో కేరళ భరించడానికి సిద్ధంగా లేదని స్పష్టం చేసింది. 'వ్యవసాయ ఉత్పత్తులను కేంద్ర ప్రభుత్వం సేకరించి, అవసరమైన వారికి న్యాయమైన ధరలకు పంపిణీ చేసే వ్యవస్థ ఉండాలి.. దీనికి బదులుగా, వ్యవసాయ ఉత్పత్తుల వాణిజ్యాన్ని కార్పొరేట్‌లు స్వాధీనం చేసుకోవడానికి ఇది అనుమతి ఇచ్చింది. రైతులకు సరసమైన ధరలను అందించే బాధ్యత నుంచి కేంద్రం తప్పుకుంటోంది' అని తీర్మానంపై చర్చ సందర్భంగా కేరళ సీఎం విజయన్ అభిప్రాయపడ్డారు. 'ఒకవేళ రైతుల ఆందోళనలు ఇలాగే కొనసాగితే కేరళపై దారుణ ప్రభావం చూపుతుంది.. ఒకవేళ కేరళ వంటి వినియోగ రాష్ట్రాలకు వ్యవసాయ ఉత్పతుల రాక నిలిచిపోతే ఆకలివైపు నెట్టేస్తుంది' అని పేర్కొన్నారు. 'ప్రస్తుతం పంటలకు ఉన్న మద్దతు ధరను కోల్పోతామని రైతులు ఆందోళన చెందుతున్నారని, ఇది కార్పొరేట్ సంస్థల బలం ముందు బేరసారాల శక్తిని బలహీనపరుస్తుంది' అని అన్నారు. 'వీటిని పరిగణనలోకి తీసుకుని రైతులు డిమాండ్ చేస్తున్నట్టుగా మూడు వ్యవసాయ చట్టాలను కేంద్రం రద్దుచేయాలని కేరళ శాసనసభ మనవి చేస్తోంది' అని సీఎం విజయన్ వ్యాఖ్యానించారు. అయితే, ఇక్కడ ఆసక్తికర విషయం ఏంటంటే.. రైతులు ప్రధానంగా వ్యతిరేకిస్తున్న ఆర్థిక భద్రతను నిర్ధారించే లక్ష్యంతో భారతదేశ దీర్ఘకాల వ్యవసాయ ఉత్పత్తి మార్కెట్ కమిటీ (ఏపీఎంసీ) వ్యవస్థ కేరళలో అమలు కావడంలేదు. హార్టికార్ప్ ఉత్పత్తులు, కూరగాయల, పండ్ల అమ్మకాల కౌన్సిల్‌లతో కూడిన ప్రత్యామ్నాయ వ్యవస్థ రాష్ట్రంలో ఉంది.

కర్నాటకలో తెరుచుకుంటున్న స్కూళ్లు

10, 12 తరగతులకు పాఠశాలల పునరుద్ధరణ

బెంగళూరు,జనవరి1(ఆర్ఎన్ఎ): కరోనా నేపథ్యంలో గత ఏడాది మార్చి నుంచి మూతపడిన స్కూళ్లు కొత్త సంవత్సరంలో తెరుచుకుంటున్నాయి. కర్ణాటకలో శుక్రవారం 10, 12 తరగతులకు పాఠశాలలను పునరుద్ధరించారు. రాజధాని బెంగళూరులో స్కూళ్లకు హాజరైన విద్యార్థుల మధ్య భౌతిక దూరం ఉండేలా తరగతి గదుల్లో సీటింగ్ ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు మాస్కులు ధరించారు. మరోవైపు తరగతి గది బోధనకు తిరిగి హాజరుకావడంపై స్టూడెంట్స్ సంతోషం వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ తరగతులతో పోల్చితే ఆఫ్‌లైన్ తరగతులు మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. తామంతా కరోనా మార్గదర్శకాలను పాటిస్తున్నామని విద్యార్థులు చెప్పారు. మరోవైపు కర్ణాటకతోపాటు కేరళ, అసోం రాష్ట్రాల్లో శుక్రవారం నుంచి తరగతులను పాక్షికంగా పునరుద్ధరించారు. కేరళలో 10, 12వ తరగతి విద్యార్థులకు నిర్దేశించిన గంటల్లో పరిమిత సంఖ్యలో స్టూడెంట్స్‌కు క్లాసులు నిర్వహించారు. అసోంలో ఎలిమెంటరీ స్థాయి నుంచి యూనివర్సిటీ వరకు అన్ని విద్యాసంస్థలను తెరిచారు. ఈ రాష్ట్రంలో సెప్టెంబర్ నుంచే దశల వారీగా స్కూళ్ల పునరుద్ధరణను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. కాగా బీహార్, పాండిచ్చేరితోపాటు పూణెలో జనవరి 4 నుంచి పాక్షికంగా పాఠశాలలను తెరువనున్నారు. మరికొన్ని రాష్ట్రాలు కూడా స్కూళ్లను జనవరిలో పునరుద్ధరించేందుకు సిద్ధమయ్యాయి. ఉత్తరప్రదేశ్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, సిక్కిం రాష్ట్రాలు ఇప్పటికే క్లాసులను పాక్షికంగా నిర్వహిస్తున్నాయి. అయితే కొత్త రకం కరోనా వ్యాప్తిపై ఆందోళన నేపథ్యంలో స్కూళ్ల పునరుద్ధరణపై కొన్ని రాష్ట్రాలు వెనుకడుగు వేస్తున్నాయి.

విమాన ప్రయాణికులకు కరోనా కిట్‌తో స్వాగతం

న్యూఢిల్లీ,జనవరి1(ఆర్ఎన్ఎ): న్యూఇయర్ నేపథ్యంలో అంతర్జాతీయ విమాన ప్రయాణికులకు వినూత్నంగా స్వాగతం పలికారు.

గురువారం రాత్రి విదేశాల నుంచి వచ్చిన వారికి ఢిల్లీ విమానాశ్రయం పోలీసులు పుష్పగుచ్ఛంతోపాటు కరోనా కిట్‌ను అందజేసి స్వాగతం పలికారు. ఈ కిట్‌లో ఒక మాస్క్, ఒక జత చేతి తొడుగులు, శానిటైజర్ బాటిల్, భౌతిక దూరం పాటించాలని సూచించే బ్యాడ్జ్ ఉన్నాయి. కరోనా నేపథ్యంలో న్యూఇయర్ వేడుకలపై ఉన్న ఆంక్షల గురించి విదేశాల నుంచి వచ్చే విమాన ప్రయాణికులకు తెలియజేసి వారిని ఉత్సాహపరిచేందుకు ఈ ఏర్పాట్లు చేసినట్లు ఎయిర్‌పోర్ట్ డీసీపీ రాజీవ్ రంజన్ తెలిపారు. విధుల్లో మోహరించిన పోలీసుల్లో మనోధైర్యాన్ని కూడా ఇలాంటి చర్యలు పెంచుతాయని చెప్పారు. క్యాబ్ బుకింగ్, పోటర్ల సహకారం, పార్కింగ్ ప్రాంతాలను తెలుపడం వంటి సహాయాన్ని కూడా తమ సిబ్బంది విమాన ప్రయాణికులకు అందజేశారని వివరించారు.

హిందూ దేవాలయాలపై ఆగని దాడులు

పాడేరు ఘాట్‌లో అమ్మవారి విగ్రహ ధ్వంసం

రాజమండ్రి,జనవరి1(ఆర్ఎన్ఎ): ఏపీలోని దేవాలయాల్లో విగ్రహాల ధ్వంసం కొనసాగుతూనే ఉంది. విజయనగరం జిల్లాలోని ప్రఖ్యాత రామతీర్థం ఆలయంలో కోదండరామ ఆలయంలో శ్రీరాముడి విగ్రహం తలను నరికేసిన ఘటన మరువక ముందే... తాజాగా పాడేరు ఘాట్‌లోని అమ్మవారి విగ్రహాన్ని దుండగులు ధ్వంసం చేశారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండురోజుల క్రితం అమ్మవారి పాదాలను దుండగులు ధ్వంసం చేశారు. రాష్ట్రంలో ఆలయాలపై వరుసగా జరుగుతున్న ఘటనలపై హిందూ సంఘాలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశాయి. తరుచుగా విగ్రహాల ధ్వంసంతో హిందువుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విగ్రహాల ధ్వంసంపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హిందూ సంఘాలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

ప్రెస్ క్లబ్‌లో నూతన సంవత్సర వేడుకలు

రాజన్న సిరిసిల్ల, జనవరి 1 (నేటినిజం ప్రతినిధి):నూతన సంవత్సర 2021 వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ లో శుక్రవారం కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు, ప్రెస్ క్ల